

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**నేటి తరానికి స్ఫూర్తి చుక్కా రామయ్య**
- మంత్రి లోకేష్
పుట్టినరోజు శుభాకాంక్షలు
2

## తిరుమలలో రాష్ట్రపతికి ఘనస్వాగతం



తిరుమల (చైతన్యరథం): శ్రీవారి దర్శనార్థం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. తిరుమలలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, జానకీ దేవి, భానుప్రకాష్ రెడ్డి, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పుష్పగుచ్ఛాలు అందించి ఆహ్వానం పలికారు.



2

## నితీష్ టీంకు చంద్రబాబు శుభాకాంక్షలు

ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఏపీ సీఎం, మంత్రి లోకేష్

## 24 నుంచి

# రైతన్నా..మీకోసం!



- వ్యవసాయ పంచసూత్రాలపై వారంపాటు అవగాహన
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రణాళిక అమలు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలతో సీఎం టెలీకాన్ఫరెన్స్
- 10 వేలమందికి దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు

- వివరాలు 2లో...

## 22, 23 తేదీల్లో సీఎం పుట్టపర్తి పర్యనట

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతితో కలిసి సాయి శతజయంత్యుత్సవాలకు హాజరు
4

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

- కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది
- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
- విద్యార్థులకు నారా భువనేశ్వరి ఉద్బోధ
- 2వ రోజు కుప్పం పర్యటనలో కేజీబీవీ, గురుకుల పాఠశాల సందర్శన
- 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందిస్తామని హామీ
- విద్యార్థులతో కలిసి భోజనం, ఆటోలో ప్రయాణించిన భువనమ్మ



- వివరాలు 3లో...

## బాలకృష్ణకు అరుదైన గౌరవం

### ఇఫీ వేడుకలో సన్మానం



హిందూపూర్ ఎమ్మెల్యే, అగ్రనటుడు నందమూరి బాలకృష్ణకు మరో అరుదైన గౌరవం దక్కింది. గోవా వేదికగా గురువారం ఘనంగా ప్రారంభమైన 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' (ఐఎఫ్ఎఫ్ఐ–ఇఫీ) వేడుకలో ఆయనను సన్మానించారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ , గోవా సీఎం ప్రమోద్ సావంత్... బాలకృష్ణను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలకృష్ణకు ఈ గౌరవం దక్కింది. ఈ నెల 28 వరకూ జరిగే ఈ వేడుకల ముగింపు కార్యక్రమంలో 50 ఏళ్ల నట ప్రస్థానం పూర్తి చేసుకున్న రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. సన్మానం అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ తన ప్రయాణంలో భాగమైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. "ఎన్టీఆర్– బసవతారకం దంపతులకు జన్మించడం నా అదృష్టం. నా ప్రయాణంలో భార్య వసుంధర సపోర్ట్ చాలా ఉందని పేర్కొన్నారు. సినిమాల్లోకి వచ్చి 50 ఏళ్లు అని, అసలు వయసు అడగొద్దు అంటూ నవ్వులు పూయించారు. నట ప్రయాణం ఇంకా కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ నట, రాజకీయ జీవితం, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నెలకొల్పడానికి గల కారణాన్ని గుర్తుచేసుకున్నారు.

## అన్నదాత సుఖీభవపై అవినీతి పత్రిక సాక్షి అసత్య ప్రచారం

- సాక్షి ద్వారా విషం చిమ్మిస్తున్న జగన్
- కూటమి ప్రభుత్వంపై తప్పుడు కథనాలు, అభూత కల్పనలు
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

7

## బెయిల్ రద్దు చేసి జైలుకు పంపాలి

- నేరస్థులను ప్రోత్సహించేలా జగన్ తీరు
- న్యాయవ్యవస్థను అపహాస్యం చేశారు
- కోర్టుకు హాజరవుతూ సిగ్గులేకుండా హడావుడా?
- టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

7

### ఎల్లవేళలా అండగా ఉంటాం

- కుప్పం ప్రజలకు భువనమ్మ భరోసా
- శాంతిపురం నివాసంలో ప్రజాదర్బార్

4

### రోగులను ప్రేమగా చూసుకోవాలి

- ప్రభుత్వ వైద్యులకు భువనమ్మ సూచన
- కుప్పం ఏరియా వైద్యశాల పరిశీలన

4

### గురువు దేవుడితో సమానం

- పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే
- నారా భువనేశ్వరి ఉద్బోధ

5

### కృష్ణమ్మకు భువనమ్మ జలహారతి

4



# 24నుంచి రైతన్నా... మీకోసం!

- వ్యవసాయ పంచసూత్రాలపై వారంపాటు అవగాహన
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రణాళిక అమలు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలతో సీఎం టెలీకాన్ఫరెన్స్
- 10 వేలమందికి దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలుచేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈక్రమంలో ఈనెల 24నుంచి కార్యక్రమాలు నిర్వహించనుంది. 24నుంచి 29 వరకూ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతోపాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్ధేశం చేశారు. ఈమేరకు రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. 'రైతన్నా.. మీకోసం' పేరిట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవాకేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషిస్తారు. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...."17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షలమందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నాం. ఇలాంటివాటితోపాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతోపాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పిలుపునిచ్చారు.

### ప్రకృతి సేద్యం... అగ్రిటెక్ ఫలితాలు వివరించండి

"రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ ప్రచారం చేయాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు దక్కుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీనివల్ల భూసార రక్షణతోపాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తోపాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలి. కడపలో ప్రకృతి సాగును పరిశీలించాను. ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏపంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతువంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యా వికాసానికి చుక్కా'ని రామయ్య!

**జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్య రథం): సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని నిరూపించిన విద్యావేత్త... మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యకు సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. గురువారం రామయ్య జన్మదినం సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "తెలుగు నేలపై విద్యా వికాసానికి చుక్కానివంటి మాస్టారు చుక్కా రామయ్య. ఐఐటీ శిక్షణ ద్వారా దశాబ్దాలపాటు ఎందరోవిద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ద ఐఐటీ రామయ్యగా గుర్తింపు పొందారు. సమాజంలో నీతి నిజాయితీ,నిబద్ధతలకు ప్రతిరూపమైన చుక్కా రామయ్యకు నూరవ జన్మదిన శుభాకాంక్షలు. ఆయన సంపూర్ణ ఆరోగ్య ఆనందాలతో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### నేటి తరానికి స్ఫూర్తి చుక్కా రామయ్య

**- మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకంక్షలు**

అమరావతి (చైతన్యరథం): విద్యావేత్త, ఐఐటీ రామయ్యగా ప్రసిద్ధులైన చుక్కా రామయ్య పుట్టినరోజు సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిమంది విద్యార్థులను ఐఐటీయన్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన గురువైన చుక్కా రామయ్య నేర్చుకోవడంలో నిత్య విద్యార్థి అన్నారు. సామాజిక సంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్సీగా ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన చుక్కా రామయ్య నేటి తరానికి స్ఫూర్తి అని మంత్రి లోకేష్ కొనియాడారు.

## నితీష్ టీంకు చంద్రబాబు శుభాకాంక్షలు

### ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఏపీ సీఎం, మంత్రి లోకేష్





పాట్నా: బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, అర్జున్ రామ్ మేఘ్వాల్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్, పలువురు బిజెపి, జెడియు నేతలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు కలిసి ముచ్చటించారు. కొత్తగా ఎన్నికైన ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఆయన మంత్రివర్గానికి చంద్రబాబు ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. "విజయవంతమైన, ప్రజాకేంద్రీకృత పాలన కోసం బిహార్‌లోని ఎన్డీఏ నాయకత్వానికి నా శుభాకాంక్షలు"



అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. సీఎంగా నితీష్ ప్రమాణ స్వీకారోత్సవానికి కేంద్ర మంత్రి కె రామ్మోహన్‌నాయుడు సైతం హాజరయ్యారు.



# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్




- కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది
- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
- విద్యార్థులకు నారా భువనేశ్వరి ఉద్బోధ
- 2వ రోజు కుప్పం పర్యటనలో కేజీబీవీ, గురుకుల పాఠశాల సందర్శన
- 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందిస్తామని హామీ
- విద్యార్థులతో కలిసి భోజనం, ఆటోలో ప్రయాణించిన భువనమ్మ

కుప్పం (చైతన్యరథం): క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఉద్బోధించారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగాలో రెండోరోజు గురువారం పరమసముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ), గురుకుల పాఠశాలలను సందర్శించారు. కస్తూర్బా పాఠశాల నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్ట పల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

## విజయానికి షార్ట్‌కట్ లేదు

పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్ , అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లి దండ్రులే స్ఫూర్తి. మా నాన్న ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేక పోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

## పిల్లలను విలువలతో పెంచాలి

విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్‌ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్‌గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంలో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నానని నారా భువనేశ్వరి తెలిపారు.












# 22, 23 తేదీల్లో సీఎం పుట్టపర్తి పర్యనట

**రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతితో కలిసి సాయి శతజయంత్యుత్సవాలకు హాజరు**

అమరావతి (చైతన్య రథం): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో జరుగుతున్న నేపథ్యంలో.. సీఎం చంద్రబాబు 22, 23 తేదీల్లో పుట్టపర్తిలో పర్యటించనున్నారు. 22న ఉదయం



8.15కి విజయవాడ నుంచి బయలుదేరి పుట్టపర్తికి వెళ్లనున్న సీఎం చంద్రబాబు.. 10.30కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు స్వాగతం పలుకుతారు. 11 గంటలకు ప్రశాంతి నిలయంలో రాష్ట్రపతి ముర్ముతో కలిసి భగవాన్ సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.20 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు వీడ్కోలు పలికి.. 3.50కు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవానికి ఉప రాష్ట్రపతితో కలిసి సీఎం చంద్రబాబు హాజరవుతారు. రాత్రికి పుట్టపర్తిలోనే బసచేయనున్న ముఖ్యమంత్రి.. 23న ఆదివారం 9 గంటలకు శ్రీ సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం పుట్టపర్తినుంచి బయల్దేరి మధ్యాహ్నం 1 గంటకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు.

# ఎల్లవేళలా అండగా ఉంటాం

**- కుప్పం ప్రజలకు భువనమ్మ భరోసా**
**- శాంతిపురం నివాసంలో ప్రజాదర్బార్**



కుప్పం (చైతన్యరథం): కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పం పర్యటనలో రెండో రోజు గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి మర్యాద పూర్వకంగా భువనేశ్వరిని కలిశారు. స్థానిక ప్రజల నుంచి భువనేశ్వరి అర్జీలను స్వీకరించారు.

సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుప్పం నియోజకవర్గం స్థాయిలో స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.






# రోగులను ప్రేమగా చూసుకోవాలి

**- ప్రభుత్వ వైద్యులకు భువనమ్మ సూచన - కుప్పం ఏరియా వైద్యశాల పరిశీలన**



కుప్పం (చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులను ప్రేమగా చూసుకోవాలని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఉద్బోధించారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో రెండోరోజు గురువారం కుప్పంలోని ఏరియా హాస్పిటల్‌ని భువనేశ్వరి పరిశీలించారు. హాస్పటల్లో రోగులకు అందిస్తున్న ఉచిత సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ ఇంటి లాంటిదని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్పటల్‌కి వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించి, అవసరమైన వైద్యసేవలు అందించాలన్నారు.



# కృష్ణమ్మకు భువనమ్మ జలహారతి

కుప్పం (చైతన్యరథం): కుప్పం పర్యటనలో రెండో రోజు గురువారం గుత్తార్లపల్లిలో జలహారతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. శ్రీ ప్రసన్న చౌడేశ్వరమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హంద్రీనీవా ద్వారా కుప్పానికి కృష్ణా జలాలు తరలింపుపై సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా కుప్పం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. "మా మాటగా చెప్పు భువనమ్మ".. అనే ప్లకార్డులతో భువనేశ్వరికి కుప్పం మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ కృష్ణమ్మకు చీర, సారె అందించడం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు.



# గురువు దేవుడితో సమానం





- **పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే**
- **నారా భువనేశ్వరి ఉద్బోధ**

కుప్పం (చైతన్యరథం): పిల్లలను ఉత్తమ విద్యావేత్తలుగా, చక్కటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గం నుంచి మెగా డీఎస్సీలో ఎంపికై ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులతో గురువారం భువనేశ్వరి సమావేశమయ్యారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన కోచింగ్ సెంటర్ నుంచి మెగా డీఎస్సీకి ఎంపికైన 20మంది ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

కుప్పం నియోజకవర్గం నుంచి 117 మంది మెగా డీఎస్సీకి ఎంపిక అవ్వటం సంతోషంగా ఉందన్నారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు మీ చేతిలో పెడతారని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే అని ఉద్బోధించారు. ఉపాధ్యాయులను దేవుడితో సమానంగా పోలుస్తారని గుర్తుచేశారు. వైసీపీ పాలన ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని విమర్శించారు.

ఆ ఐదేళ్లు కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే మన రాష్ట్రం ఎంతో ఉన్నత స్థానంలో ఉండేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతరం కష్టపడుతున్నారని భువనేశ్వరి అన్నారు.



---

### సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో
## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



పుట్టపర్తి (చైతన్యరథం): సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పుట్టపర్తిలోని సాయికుల్వంత్ హాల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. సాయి బోధనలు తనపై చూపిన ప్రభావాన్ని, అనుభూతులను గుర్తు చేసుకున్నారు. అంతకుముందు శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ.. తాను ఎవరికీ బోధించడానికి రాలేదని, ఇక్కడి భక్తి, విలువలు, సేవా భావాన్ని చూసి.. ఎక్కువ పని చేసేందుకు ప్రేరణ పొందడానికే వచ్చానని చెప్పారు. జీవితంలో శాంతి ఎంతో ముఖ్యమని, అది ఉంటే సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చని చెప్పారు.

## అక్రమాస్తుల కేసులో జగన్ జైలుకెళ్లడం ఖాయం

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి (చైతన్యరథం): అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆరేళ్ల తర్వాత తప్పని పరిస్థితుల్లో విచారణ నిమిత్తం కోర్టుకు వెళ్తూ.. కార్యకర్తలతో బల ప్రదర్శనకు దిగడం.. జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తాను కోర్టుకు హాజరైతే సమస్యలు ఎదురవుతాయని కోర్టును ప్రభావితం చేసే ఎత్తుగడలో భాగంగానే హైదరాబాద్‌లో నానా హంగామా సృష్టించారని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. ప్రజాబలం ఉందని చెప్పుకోవడానికి ముందస్తు పకడ్బందీ ప్రణాళికతోనే పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీ నిర్వహించి.. హైదరాబాద్ వాసులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. విచారణలో భాగంగా కోర్టులకు హాజరయ్యేవారు వినయంగా వ్యవహరిస్తారని... జగన్‌లో మాత్రం ఉన్మాదం కనిపిస్తోందన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రూ. వేల కోట్ల అక్రమ



ఆస్తులు అర్జించిన జగన్.. కోర్టు కేసుల నుంచి తప్పించుకుని ఎంతోకాలం బయట తిరగలేరని వ్యాఖ్యానించారు.

## భక్తులను తప్పుదోవ పట్టించే సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దు

**- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు**



తిరుమల (చైతన్యరథం): భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని శ్రీవారి భక్తులకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. కొందరు వ్యక్తులు తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు ఈ నెల 29న ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తిరుమల పవిత్రతను కాపాడేందుకు, భక్తుల విశ్వాసం నిలబెట్టేందుకు చేపట్టాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

### రాజధాని రైతుల సమస్యల
## పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించింది. తమకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో వేసిన సరిహద్దు రాళ్లు వివిధ కారణాలతో తొలగిపోయినట్లు మంత్రి నారాయణ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో డిసెంబర్ 15 నుంచి హద్దు రాళ్లు లేని ప్లాట్లకు పెగ్ మార్క్‌లు వేసి హద్దు రాళ్లు వేయాలని సీఆర్డీయే నిర్ణయించింది. మూడు నెలల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించింది.

## చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ చాకచక్యంతో...

# ఆంధ్రప్రదేశ్‌లో చరిత్రచూడని పెట్టుబడులు!

రాష్ట్రంలో 17నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కొలువుదీరిన ప్రజాప్రభుత్వం గత పెట్టుబడుల చరిత్రను తిరగరాస్తోంది. విజనరీ లీడర్ చంద్రబాబు గారి బ్రాండింగ్, డైనమిక్ మంత్రి నారా లోకేష్ అత్యద్భుతమైన పనితీరు, చొరవతో భారతదేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని భారీ పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వెల్లువెత్తుతున్నాయి. ఈనెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులు పోటెత్తాయి. 613 పారిశ్రామిక సంస్థలు రూ.13.25లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయులు కుదుర్చుకున్నాయి. అంతకుముందు 16నెలల కాలంలో సుమారు 200 పరిశ్రమలు $120 బిలియన్ డాలర్లు (రూ.10.25లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎపి ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మొత్తంగా 17నెలల వ్యవధిలో రాష్ట్రానికి రూ.23.5లక్షల కోట్లు పెట్టుబడులు తరలివచ్చాయి. ఇందులో రూ.లక్షకోట్ల పైబడిన, సమీప భారీ పెట్టుబడులే రూ.10లక్షల కోట్లకు పైగా ఉండటం విశేషం.

### దేశ చరిత్రలోనే భారీ పెట్టుబడులు

దేశచరిత్రలో భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి గూగుల్ ఎఐ హబ్ $15 బిలియన్ డాలర్లు (రూ.1.33లక్షల కోట్లు), దేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఆర్సెలర్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్ రూ.1.35లక్షల కోట్లు, రిలయన్ డాటా సెంటర్ రూ.1.10లక్షల కోట్లు, రిలయన్స్ సిబిజి (రూ.65వేలకోట్లు, ఎబిసి క్లీన్ టెక్ రూ.1.10లక్షల కోట్లు, ఎన్ టిపిసి గ్రీన్ రూ.1.85లక్షల కోట్లు, బ్రూక్ ఫీల్డ్ డాటా సెంటర్ 1.10లక్షల కోట్లు, బిపిసిఎల్ రిఫైనరీ రూ.95వేల కోట్లు, రెన్యూ పవర్ రూ.82 వేల కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కేవలం 9 బడా సంస్థలు రూ.10లక్షలకోట్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. గత 17నెలల కాలంలో నెలకు సగటున రూ.1.40లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు తరలివచ్చాయి. ఒక స్టార్టప్ స్టేట్‌లో పెట్టుబడిదారులు ఇంత భారీఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిచూపడం అసాధారణం, అద్భుతం.

### 20 లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు

ప్రభుత్వ ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యువతకు 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని మాట ఇచ్చారు. ఎన్నికల కోసం అలవిగాని హామీలు ఇచ్చి... అవసరం తీరాక వదలేయడం సాంప్రదాయ రాజకీయ నాయకులకు అలవాటు. అందుకు భిన్నంగా మంత్రి లోకేష్ యువతకు ఇచ్చిన ప్రధాన హామీని అమలుచేసేందుకే త్రికరణశుద్ధితో ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఏ క్షణాన్ని వృధా చేయకుండా ఆయన




మెరుపువేగంతో ముందుకు సాగుతున్నారు. అమెరికా, దావోస్, సింగపూర్, యుకె, ఆస్ట్రేలియాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలకు విస్తృతంగా చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరించి వారిని రాష్ట్రానికి రప్పించడం సఫలీకృతమయ్యారు. ఫలితంగా రాష్ట్రానికి పెట్టుబడుల సునామీలా తరలివచ్చాయి.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మంత్రం

గతంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రానికి పెద్దఎత్తు పరిశ్రమలు తరలిరావడం వెనుక ప్రధాన మంత్రం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. మంత్రి లోకేష్ పెట్టుబడుల చర్చలో ప్రయోగిస్తున్న బ్రహ్మాస్త్రం ఇదే. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పరిశ్రమలకు కేవలం 21రోజుల్లో అన్ని అనుమతులు లభిస్తాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో అత్యుత్తమ ప్రోత్సాహకాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర 23 పారిశ్రామిక పాలసీలను ప్రకటించారు. ప్రోత్సాహకాల కోసం గతంలో మాదిరి అధికారులు, రాజకీయనేతల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఎస్క్రో ఎకౌంట్ ద్వారా నేరుగా వారి ఎకౌంట్లకు బదిలీ చేస్తామని భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ విధానం వల్ల ప్రోత్సాహకాల కోసం పారిశ్రామికవేత్తలు ఎవరివద్దకూ పైరవీల కోసం వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఎంఓయు ప్రకారం వివిధ దశల్లో పెట్టుబడులను గ్రౌండింగ్ చేసిన సంస్థలకు ఎస్క్రోద్వారా ప్రభుత్వం నగదు ప్రోత్సహకాలను జమచేస్తుంది.

### డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ పరుగులు

రాష్ట్రంలో పెట్టుబడిదారుల ఆకర్షణకు మంత్రి లోకేష్ ఉపయోగిస్తున్న రెండవ ఆయుధం డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్. కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వాన అభివృద్ధిలో జెట్ స్పీడ్‌తో ముందుకు సాగుతున్నామని చెప్పడమే ఆయన అంతర్యం. అయితే ఇది ఆషామాషీగా చెబుతున్న మాట మాత్రమే కాదు. పలు సందర్భాల్లో నిరూపితమైంది. గూగుల్ సంస్థ ప్రతినిధులతో మంత్రి లోకేష్ తొలిసారి విశాఖపట్నంలో చర్చలు జరిపినపుడు వారు 3 ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అయితే ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రస్థాయిలో పాలసీలను సవరించాల్సి ఉంది. మంత్రి లోకేష్ తన దృష్టికి తెచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రంగంలోకి దిగి ప్రధాని నరేంద్ర మోడీతో ఆ సమస్యలపై మాట్లాడి, పరిష్కరించారు. అలాగే ఆర్సెలర్స్ మిట్టల్ అధినేత ఆదిత్య మిట్టల్‌తో మంత్రి లోకేష్ తొలిసారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపినపుడు రాష్ట్రంలో పెట్టుబడులకు స్లరీ పైప్ లైన్ ఏర్పాటుకు అనుమతులు కావాలని కోరారు. వెంటనే కేంద్రంతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించడంతో రాష్ట్రంలో రూ.1.35లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎఎం & ఎన్ఎస్ ముందుకువచ్చింది.

### సమర్ధనాయకత్వంతోనే పెట్టుబడుల వరద

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల రాకకు మరో ముఖ్యమైన కారణం అనుభవం గల సమర్థ నాయకత్వం. గత ఏడాది జూన్ 12వతేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 4వసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. చంద్రబాబునాయుడి బ్రాండింగ్ వల్లే రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కఠోరశ్రమతో హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా మార్చారు. ఈరోజు హైదరాబాద్‌లో 10లక్షల మందికి పైగా యువత ఐటి పరిశ్రమలో ఉద్యోగాలు చేస్తున్నారంటే అది చంద్రబాబు చలవే. ఐటి ఉద్యోగాల ద్వారా సాధారణ మధ్య తరగతి కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం ఏర్పడి వారి జీవన స్థితిగతులు మారిపోయాయి. ఇప్పుడు మళ్లీ చంద్రబాబునాయుడు సమర్థ నాయకత్వంలో అంతకుమించి విశాఖ మహానగరం పెట్టుబడులకు గేట్ వేగా మారుతోంది. విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దాలన్న పట్టుదలతో మంత్రి లోకేష్ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నారు.

### లోకేష్ పనితీరుపై ప్రశంసల జల్లు

చంద్రబాబునాయుడు జిపిఎస్ అయితే తాము మిసైల్... ఆయన మార్గదర్శకత్వంలోనే ముందుకు సాగుతున్నామని యువనేత లోకేష్ పెట్టుబడుల సదస్సులో చెప్పారు. పెట్టుబడుల సాధనలో యువనేత లోకేష్ చూపుతున్న పనితనాన్ని అంతర్జాతీయ పారిశ్రామిక, మీడియా సంస్థలు ప్రశంసిస్తున్నాయి. ప్రముఖ అంతర్జాతీయస్థాయి మీడియా సంస్థ రాయిటర్స్ తాజాగా ప్రచురించిన ఒక కథనంలో మంత్రి లోకేష్ పనితీరుపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. "స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చదివిన 42 ఏళ్ల యువకుడు భారతదేశంలో పెట్టుబడులకు ఆసక్తి చూపే బహుళజాతి సంస్థలకు ఇష్టమైన వ్యక్తిగా మారాడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో తమకున్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకుని దేశంలో పెట్టుబడులకు గల అడ్డంకులను తొలగించి బిలియన్ల డాలర్ల ప్రాజెక్టులకు తక్షణ అనుమతులు పొందుతున్నాడు" అని పేర్కొనడం యువనేత లోకేష్ శక్తి, సామర్థ్యాలకు అద్దంపడుతోంది.

**కందిమళ్ల కృష్ణారావు,**
సీనియర్ పాత్రికేయుడు
& రాజకీయ విశ్లేషకుడు









అన్నదాత సుఖీభవపై

# అవినీతి పత్రిక సాక్షి అసత్య ప్రచారం

- సాక్షి ద్వారా విషం చిమ్ముతున్న జగన్
- కూటమి ప్రభుత్వంపై తప్పుడు కథనాలు, అభూత కల్పనలు
- అభివృద్ధిని అడ్డుకోవాలనే దురుద్దేశంతో బురదజల్లుడు
- ప్రజల తీర్పు అంగీకరించలేని జగన్
- మీడియాను దుర్వినియోగం చేస్తూ అవాస్తవాలతో కట్టుకథలు
- ప్రజలు మరోసారి మోసపోబోరు
- కూటమి ప్రభుత్వం పారదర్శక పరిపాలనతో ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై అవాస్తవ ప్రచారానికి జగన్ చేతిలో ఉన్న అవినీతి పత్రిక సాక్షి వేదికగా మారిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, సుస్థిరపాలన కోసం కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీ ఇచ్చినప్పటికీ, ఆ వాస్తవాన్ని అంగీకరించలేని జగన్ తప్పుడు కథనాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అభివృద్ధి పయనాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పలు దిశా నిర్దేశక నిర్ణయాలు తీసు కుంటుండగా, దానికి అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశ్యంతో కుట్రపూరితమైన కథనాలను ప్రచురించడం బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమన్నారు. అన్నదాత దుఃఖీభవ.. కర్షకుడిని మోసం చేసిన బాబు సర్కార్.. శీర్షికతో సాక్షిలో ప్రచురించిన కథనం పూర్తిగా అభూత కల్పనగా మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలన్న లక్ష్యంతో చేపట్టిన అసత్య ప్రచారంగా మంత్రి అభివర్ణించారు. ప్రజలు ప్రతీ విషయాన్ని గమనిస్తున్నారని, ఇటువంటి అవాస్తవాలకు మరోసారి మోసపోబోరని మంత్రి అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు అవకాశాల సృష్టి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, దారితప్పించే ప్రయత్నాలు ఏవైనా ప్రజల తీర్పు ముందర నిలబడలేవని మంత్రి హెచ్చరించారు.

### అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్‌పై సూపర్ సిక్స్ హామీ అమలు

సాక్షి యాజమాన్యం ప్రచురించిన వార్త పూర్తి అవాస్తమని తేల్చిచెప్పారు. తమ ప్రభుత్వం రైతన్నలకు చేదోడుగా ఉంటూ మరింత మెరుగైన సేవలు అందిస్తూ, కర్షకుల మన్ననలు పొందుతోందన్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం గురించి వివరించారు. రైతాంగానికి సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీకి అనుగుణంగా భూ యజమానులు, అటవీ భూమి సాగుదారులకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రెండువిడతల్లో (ఖరీఫ్, రబీ సీజన్‌లకు) పీఎం కిసాన్ లబ్ధితో కలిపి అర్హత గల ప్రతి రైతుకు రూ.14,000 ఇచ్చామని, మిగిలిన రూ. 6000 మూడవ విడతలో ఇవ్వడం ద్వారా ఏడాదికి రూ. 20000 సాయం అందుతుందని తెలిపారు. ఈ పథకం కింద 46.86 లక్షల భూయజమానులు, అటవీ భూమి సాగుదారులైన రైతు కుటుంబాలకు రు.6309.44 కోట్లను కూటమి ప్రభుత్వం అందించింది. (పీఎం కిసాన్ పథకం కింద రూ.1623.60 కోట్లతో కలిపి) రాష్ట్రంలోని అర్హులైన భూమిలేని సాగుదారులందరికీ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు నుండి సంవత్సరానికి రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ- పంట ప్రక్రియ పూర్తవగానే కౌలు రైతుల అర్హతను ధృవీకరించి రెండువిడతల్లో నగదు అందజేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### దేశంలోనే ముందువరుసలో ఏపీ

ఈ 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా నెరవేరుస్తూ ప్రాథమిక వ్యవసాయ రంగంలోని వ్యవసాయం, ఆక్వా కల్చర్, ఉద్యాన, పట్టు శాఖల్లో, పశు పోషణ, పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తిలో సాధించిన ప్రగతిలో దేశంలోనే ముందువరుసలో మన రాష్ట్రం ఉందన్నారు. ఇవన్నీ చేస్తూనే విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు కూటమి ప్రభుత్వం మద్దతుగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. ఇన్పుట్ సబ్సిడీ విషయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రు.310 కోట్ల మేర అందించింది. మొంథా తుఫానుకు నష్టపోయిన 3.26 లక్షల మంది రైతులకు రు.390 కోట్ల రూపాయలు పరిహారం చెల్లించబోతున్నామని తెలిపారు. పంటల బీమా విషయంలో పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూ, మామిడి పంటను కూడా మొదటిసారిగా బీమా పరిధిలోకి తెచ్చామన్నారు. బీమా పొందేందుకు వీలుగా పంటకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి నమోదు చేసేందుకు, దిగుబడుల వివరాలను తెలుసుకునేందుకు శాటిలైట్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల నుంచి రూ.15,955 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేవలం 24 నుండి 48 గంటలలోపు నగదు చెల్లించామని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ ధరల వ్యత్యాసం ఏర్పడినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సరైన మద్దతు ఇవ్వడం, రైతు బజార్లు, మార్కెట్ సౌకర్యాలను విస్తృత పరచటం, తదితర చర్యలతో రైతులను ఆదుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### నల్ల బర్లీ, ఉల్లి, తోతాపురి మామిడి, కోకో పంటలకు ప్రత్యక్ష మద్దతు

నల్ల బర్లీ పొగాకు మార్కెట్ ధరల విషయములో సమస్యలు ఏర్పడినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం రూ.273 కోట్ల నిధులను కేటాయించి 12 వేల మంది రైతుల నుండి 19.77 మిలియన్ కిలోల నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేసిందన్నారు. అదేవిధంగా ఉల్లి ధరల విషయంలో 30 వేల రైతులకు హెక్టారుకు రూ. 50000 చొప్పున చెల్లించామని, తోతాపురి మామిడి విషయములో 5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని కంపెనీల ద్వారా కొనుగోలు చేయించి, వారు కొనుగోలు చేసిన ధరమీద కిలోకు రూ.4 చొప్పున అదనంగా చెల్లించి 51 వేల మంది రైతులకు రూ.173 కోట్ల మేర ప్రయోజనం చేకూర్చామన్నారు. కోకో రైతులకు కిలోకు అదనంగా రూ.50/ చెల్లించి, 2358 మెట్రిక్ టన్నుల కోకో బీన్స్ కంపెనీల ద్వారా కొనుగోలు చేసి 4 వేల మంది రైతులకు రూ.12 కోట్ల మేర లబ్ధి చేకూర్చామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం సాగులో దేశంలోనే మన రాష్ట్రాన్ని ముందు వరసలో ఉంచి ఆదర్శంగా నిలిచాం. వ్యవసాయ యాంత్రీకరణ విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తే ప్రస్తుత ప్రభుత్వం 2025-26 సంవత్సరములో రూ.164.158 కోట్ల రాయితీతో పనిముట్లను పంపిణ చేసింది. రూ.80 కోట్ల రాయితీ నిధులతో 80% రాయితీపై 1000 కిసాన్ డ్రోన్ లను ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం పక్కన పెట్టిన భూసార పరీక్షలు మళ్ళీ మొదలు పెట్టి, 6 లక్షలకు పైగా భూసార పరీక్షలు నిర్వహించి 3.5 లక్షల మందికి సాయిల్ హెల్త్ కార్డులు అందజేశాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా పథకాలను అందించడంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆచరణలో చూపుతూ రైతు సంక్షేమంపై మా చిత్తశద్ధిని చాటు కుంటున్నాం. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారేలా, రైతులకు ఆర్థిక భరోసా పెంచేలా పంచ సూత్రాల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాం. సాగునీటి భద్రత కల్పించటం, డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగుకు సాంకేతికను జోడించే అగ్రిటెక్ విధానం, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఆహార శుద్ధి, పంటల ధర విషయంలో మద్దతు ఇవ్వడం ద్వారా రైతులను బలోపేతం చేయబోతున్నాం. రైతుల విషయంలో తక్కువ కాలంలోనే వివిధ సమస్యలు అధిగమించి, రైతులకు నిరంతరం సేవలు అందిస్తూ వారిని అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# బెయిల్ రద్దు చేసి జైలుకు పంపాలి

- నేరస్థులను ప్రోత్సహించేలా జగన్ తీరు
- న్యాయవ్యవస్థను అపహాస్యం చేశారు
- కోర్టుకు హాజరవుతూ సిగ్గులేకుండా హడావుడా?
- టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్‌రెడ్డిపై టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రూ.43,000 కోట్ల భారీ ఆర్థిక అవినీతి కేసుల్లో జగన్ మోహన్ రెడ్డి ఏ1గా ఉన్నారని స్పష్టంగా పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్రమాలపై సీబీఐ విస్తృత దర్యాప్తు చేపట్టి 2012 నాటికే మొత్తం 11 ఛార్జ్‌షీట్లు దాఖలు చేసింది. ఈ అక్రమాలు ఆంధ్రప్రదేశ్ ప్రజల ఖజానాకు భారీ నష్టం కలిగించా యని అన్నారు. ఇటువంటి అవినీతిని రాష్ట్ర ప్రజలు ఎన్నడూ మరు వరని దీనికి సంబంధించిన చట్టపరమైన ప్రక్రియలు స్పష్టంగా కొనసాగుతున్నా యని పేర్కొన్నారు. జగన్ 18 నెలలు రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. బెయిల్ ఇచ్చేటప్పుడు సుప్రీంకోర్టు డివిజనల్ బెంచ్ జడ్జీలు, ఇంత తక్కువ సమయంలో జగన్‌రెడ్డి ఇన్ని కోట్లు ఎలా సంపాదించగలిగాడని ప్రశ్నించి, ఆర్థిక పరమైన కేసులు హత్య కేసుల కంటే అత్యంత ప్రమాదకరమైనవి అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఈ రోజు హైదరాబాద్‌లో ఆడిన 'డ్రామా'.. నటించిన తీరు వర్ణణాతీతం.. న్యాయవ్యవస్థను అపహాస్యం చేశారని ధ్వజమెత్తారు. ఆయన గతంలో కోర్టుకు హాజరు నుంచి మినహాయింపు కోరుతూ తాను ముఖ్యమంత్రిని, కోర్టుకు వస్తే శాంతి భద్రతలకు ప్రమాదం కలుగుతుందని, ప్రజల జీవనం కుంటుపడు తుందని, రాష్ట్ర ఖజానాకు ఖర్చు అవుతుందని చెప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక ముద్దాయి కోర్టుకు వస్తుంటే జనం ఎందుకు రావాలి? జగన్ దేశం కోసం పోరాడిన మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కాదు.. ప్రజల సొమ్ము కొట్టేసిన ఆర్థిక నేరస్థుడు. గతంలో మాజీ ప్రధానులు, ముఖ్యమం త్రులు కూడా కోర్టుకు హాజర య్యారు. సీఎం అనే కారణంతో హాజరు నుంచి మినహా యింపు కోరడం సబబు కాదు అని, చట్టం దృష్టిలో దొంగ దొంగే నని స్పష్టం చేశారు.



### జగన్ ఏమైనా దేశ సేవకుడా?

దండాలు పెడుతూ వస్తున్నాడు.. ఆయన ఏమైనా దేశ సేవకుడా? ఆంధ్రప్రదేశ్ కోసం అసువులు బాసిన పొట్టి శ్రీరాము లు లాంటివాడా? బ్రిటిష్ వారి తుపాకులకు రొమ్ము విరిచిన ప్రకాశం పంతులా? హైకోర్టులో చిన్న కామెంట్ చేస్తే రాజీనామా చేసి నీలం సంజీవరెడ్డి లాంటివాడా? ప్రజల సొమ్ము కొట్టేసి, 11 ఛార్జిషీట్లు ఎదుర్కొంటున్న ఆర్థిక నేరస్థుడు, ముద్దాయి కోర్టుకు హాజరయ్యే సందర్భంగా పొట్టి శ్రీరాములు వంటి దేశసేవకులు, త్యాగధనులతో పోల్చుకునే విధంగా, ప్రజలకు అభివాదం చేసే విధంగా వ్యవహరించడం సిగ్గు లేనితనం అని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి కోర్టుకు హాజరవుతున్నప్పుడు పెద్దఎత్తున హడావుడి చేసి ప్రజల నుంచి దండాలు అందుకోవడం ద్వారా తాను ఏదో గొప్ప త్యాగం చేసిన వ్యక్తిగా లేదా ప్రజా నాయకుడిగా చూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అయితే వాస్తవానికి ఆయ న ఆర్థిక నేరాల కేసుల్లో ముద్దాయి మాత్రమే అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హైదరాబాద్ నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా జరిగిన రభస, అలజడి సీబీఐ కోర్టును ప్రభావితం చేసేదిగా ఉంద ని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పోలీసులు జగన్‌ను నియంత్రించడంలో తత్తరబడ్డారని విమర్శించారు. ముద్దాయిని ఒక పోలీస్ వ్యాన్‌లో ఎక్కించి నలుగురు పోలీసులు నేరుగా కోర్టుకు తీసుకురావచ్చు, కానీ ఆ విధంగా చేయకుండా అరాచకం సృష్టించేందుకు అనుమతించారని విమర్శించారు. ముద్దాయి రాకకు ప్రాధాన్యత ఇచ్చి సీబీఐ కోర్టు పరిసర ప్రాంతాల్లో దుకాణా లను మూయించడం, కక్షిదారులు, న్యాయవాదులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు.

### న్యాయమూర్తులకు విజ్ఞప్తి

వైసీపీ సోషల్ మీడియాలో 'లయన్ ఈజ్ బ్యాక్ టు హైదరాబాద్', 'రేపు హైదరాబాద్‌లో ఉండేది జగనన్న రూల్' వంటి పోస్టులు పెట్టడం, '2029లో 88 మ్యాజిక్ ఫిగర్ దాటిన తర్వాత గంగమ్మ జాతరే' అని ప్లకార్డులు ప్రదర్శించడం ద్వారా వీరు తెలంగాణ ప్రభుత్వాన్ని, న్యాయస్థానా లను బెదిరించాలని చూస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. 13 ఏళ్లుగా కండిషన్ బెయిల్‌లో ఉన్న ముద్దాయి బరితెగించి వ్యవహరించడాన్ని న్యాయ స్థానాలు తీవ్రంగా పరిగణించి బెయిల్ రద్దు చేసి విచారణ పూర్తయ్యే వరకు రిమాండ్‌కు పంపి జైలులోనే ఉంచాలని డిమాండ్ చేశారు. సీబీఐ కోర్టు న్యాయమూర్తికి, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి చేతులెత్తి నమస్క రిస్తూ ఈ వ్యవహారాన్ని ప్రత్యేకంగా తీవ్రంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ మోహన్‌రెడ్డి దొంగ కారణాలతో కోర్టుకు హాజరుకాకుండా ఉన్న వ్యక్తి అని ఇప్పుడు ఇంత రభస చేస్తుంటే చూస్తూ ఊరుకోకూడదని, వెంటనే అతని బెయిల్‌ను రద్దు చేసి రిమాండ్‌కు పంపి విచారణ పూర్తి అయ్యే వరకు జైలులోనే ఉంచాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థకు, సీబీఐ కోర్టుకు ఇది పరీక్షా కాలం అని ఈ కేసులో 11 చార్జిషీట్లు ఉన్నా విచారణ ముందుకు పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఈరోజు వ్యవహరించిన తీరు ద్వారా తాను అరాచక శక్తిని, రౌడీని, చట్టా లను గౌరవించనివాడిని, రాజ్యాంగం అంటే నమ్మకం లేనివాడిని అని స్వయంగా నిరూపించుకున్నారు. నిందితుడు కోర్టుకు కేవలం ఒక గంట మాత్రమే హాజరవుతానని షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా జగన్ న్యాయస్థానాన్ని ఆదేశిస్తున్నాడా, న్యాయస్థానాన్ని గౌరవించ డం లేదా అని ప్రశ్నించారు. జగన్ వ్యవహరించిన తీరు తాగు బోతు, నిప్పు తొక్కిన కోతిలాగా ఉందని, బాధ్యత గల పౌరుడిలా వ్యవహరించలేదని తీవ్ర పదజాలంతో మండిపడ్డారు.

# మోసపూరితంగా భూమి రిజిస్ట్రేషన్

- చట్టబద్ధ భూమి కబ్జాకు యత్నం..
- కొడుకుల క్రూరత్వం..ఇంట్లో బంధించి దాడులు
- ప్రజావేదికలో సమస్యలపై బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి డోలా, వలవల బాబ్జీ





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజ నేయ స్వామి, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ బోర్డ్ చైర్మన్ వలవల బాబ్జీ అర్జీలు స్వీకరించారు. తిరుపతి జిల్లా పుత్తూ రు మండలం భవాని నగర్ గ్రామానికి చెందిన బంగారయ్య ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 245/3ఏ2కి సంబంధించిన భూమి చాలా సంవత్సరాలుగా తమ కుటుంబ ఆధీనంలో ఉంది. భూమిపై చట్టపరమైన హక్కులు కలిగి ఉన్నాం. ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారి కూడా నిర్ధారించారు. అయితే తాయి మాంబపురం గ్రామానికి చెందిన ఎం.బాలకృష్ణ తన ప్రమేయం లేకుండా అక్రమంగా మోసపూరితంగా పత్రాలు సిద్ధం చేసుకుని భూమిని తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

**భూమి ఆక్రమణ యత్నం**

చిత్తూరు జిల్లా కుప్పం మండలం అడవి బూదుగురు గ్రామా నికి చెందిన రాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్లు 109/43లో 0.09 సెంట్లు, 109/4ఏ లో 0.08-25 సెంట్లు మొత్తం 0.17 సెంట్లు భూమి తమ పేరుమీద రిజిస్ట్రేషన్ పత్రాలతో చట్టబద్ధంగా ఉంది. అయితే అదే గ్రామానికి చెందిన చిన్నయ్య భార్య శాంత, కుమారులు చంద్రయ్య, చిన్నయ్య, పాపయ్య అనే వారు తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ.. కర్రలతో దాడి చేయడానికి యత్నించారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరిం చాలని కోరారు.

**కొడుకు, కోడళ్ల వేధింపులపై ఫిర్యాదు**

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కాటూరు గ్రామానికి చెందిన రామలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 205/1, చ.గ. 239, డోర్ నెం. 4-70 వద్ద ఉన్న పూరి ఇల్లు తమ భర్తతో కలిసి కష్టపడి నిర్మించుకు న్నాం. అయితే ఇద్దరు కుమారులు ఇందిరాసి ప్రేమ్‌కుమార్, ఇందిరాసి పవన్‌కుమార్ బెదిరింపులతో కలిసి ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం.161/2021గా ఇంటి ని ఉచిత సెటిల్‌మెంట్ పేరుతో చిన్న కుమారుని పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత నుంచే ఇద్దరు కుమారులు ప్రతిరోజూ మద్యం తాగి వచ్చి వారి తో పాటు వాళ్ల భార్యలు తమని కొట్టడం, అవమానించడం బూతులు తిడుతూ వేధిస్తున్నారు. అంతేకాకుండా ప్రతిరోజూ 5-6 మంది తాగుబోతులను ఇంటికి తీసుకువచ్చి తాగుబోతు వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. దీనిపై ప్రశ్నించగానే ఇది మా ఇల్లు.. మీకు ఉండటానికి హక్కు లేదు అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇంట్లో బంధించి దారుణంగా కొట్టి ఇంట్లో ఉంటే చంపేస్తామంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ఇంటి స్థలం మంజూరు చేయాలి**

పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 2018లో టీడీపీ ప్రభుత్వంలో మెయిన్ రోడ్డుకు సిమెంట్ రోడ్ వేయడానికి తమ బిల్డింగ్‌ను కూల్చి వేశారు. పంచాయతీ అధ్యక్షుడు టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు నష్టపరిహారం, ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ సమ స్యను పట్టించుకోలేదు. స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశాక కూడా తాము టీడీపీ వారికి మద్దతిచ్చారు అంటూ తమకు స్థలం ఇవ్వడాన్ని తిరస్కరించారు. గ్రామంలో 120 మందికి స్థలాలు ఇచ్చినా తమకు మాత్రం ఇవ్వలేదు. రెవెన్యూ సదస్సులో ఎమ్మె ల్యే పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ఇంటి స్థలం మంజూరు చేయాలని తహసీల్దార్, వీఆర్వోలకు ఆదేశిం చారు. ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ తమ సమస్యకు పరిష్కా రం రాలేదు. వారిపై చర్యలు తీసుకుని తమకు ఇంటి స్థలం మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.

# రైతులకు కొండంత అండగా చంద్రన్న



**అన్నదాత సుఖీభవ నిధులతో కొండంత భరోసా**

**జగన్ వారిని దారుణంగా మోసగించాడు: శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్**

మంగళగిరి (చైతన్యరథం): అన్నదాతకు కొండంత అండగా చంద్రన్న మరోసారి 'అన్నదాత సుఖీభవ' రెండోసారి నిధులు విడు దల చేసి రైతుకు భరోసానిచ్చారని ప్రభుత్వ సలహాదారు, శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ తెలిపారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని జగన్‌రెడ్డి ఎంత దారుణంగా నట్టేట ముంచేశారో ఈ గణాంకాలే సాక్ష్యమన్నారు. ఆయన గత ఐదేళ్లలో రైతులకు రూ.58 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రూ.39 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి రైతును పూర్తిగా దగా చేశారు. ధాన్యం అమ్ముకున్నా రైతుకు డబ్బులివ్వని దుస్థితి తీసుకొచ్చారు. 84,724 మంది రైతులకు చెల్లించాల్సిన రూ. 1,674.47 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బం దులకు గురిచేశారు. అధికా రంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రైతు కష్టం విలువ తెలిసి ఆ బకాయిలను వెంటనే చెల్లించి రైతుకు భరోసా ఇచ్చింది. జగన్‌రెడ్డి 'వైఎస్సార్ రైతు భరోసా' అని హంగామాగా ప్రచారం చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయమే లక్ష్యంగా పనిచేశారు. రాష్ట్ర నిధుల నుంచి ఆయన కేవలం రూ.3,000 మాత్రమే ఇచ్చి మిగతా రూ.6,000 కేంద్రం పీఎం-కిసాన్‌ను కలిపి రూ.13,500 అని అబద్ధాల హడావిడి సృష్టించారు. అంటే ఐదేళ్లలో ఒక్కో రైతుకు ఆయన ద్వారా కనీసం రూ. 30,000 నష్టం జరిగింది. 64 లక్షల మందికి ఇస్తానని హామీ ఇచ్చి చివరకు లక్షలాది మంది అర్హులను పక్కన పెట్టి కేవలం 52 లక్షల మందికే వర్తింపజేశారు. రైతులను ఎలా జగన్‌రెడ్డి మోసగిం చారో చెప్పడానికి ఈ మోసం చాలు. జగన్‌రెడ్డి పాలన ఎంత అరాచకంగా ఉందంటే... గిట్టుబాటు ధర లేక, ప్రకృతి విపత్తుల నిధి రూ.4 వేల కోట్లు ఏర్పాటు చేయక, ధరల స్థిరీకరణ నిధి రూ.3 వేల కోట్లకు దిక్కులేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో మానవ హక్కుల సంఘాల నివేదిక ప్రకారం 2,552 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. దేశం లో రైతు ఆత్మహత్యల సంఖ్యలో రాష్ట్రం 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానం దక్కించుకోవడం వైసీపీ పాలనలోని చీకటి అధ్యాయం. 2024 జూన్ లోపు ఆరు నెలల్లోనే 213 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చింది. మా సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు నిజమైన భరోసా ఇచ్చాం. పెట్టుబడి సాయం కింద కేంద్రం రూ.6,000 (పీ-కిసాన్)కు అదనంగా రాష్ట్రం సొంతంగా రూ.14,000 కలిపి మొత్తం రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తున్నాం. ఇదే నిజమైన రైతు సంక్షేమం.

**రెండో విడత నిధులు**


రెండవ విడత డబుల్ ధమాకాలో భాగంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా అయిన వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం నుంచే 46.86 లక్షల మంది రైతులకు రూ.7,000 (కేంద్రం రూ.2,000, రాష్ట్రం రూ.5,000) చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లు విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆత్మహత్య లు తగ్గాయి.. 17 నెలల పాలనలో రైతు ఆత్మహత్యలు 128కి మాత్రమే పరిమితమయ్యాయి. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడటానికి ఇదే నిదర్శనం. జగన్ రెడ్డి పాలనలో కేవలం 1.43 లక్షల మంది కౌలు రైతులు మాత్రమే 'రైతు భరోసా' పరిధిలోకి వచ్చారు. వారికి కూడా రాష్ట్రం నుంచి రూ.7,500 మాత్రమే ఇచ్చి కౌలు రైతులపై పూర్తి నిర్లక్ష్యం చూపారు. కానీ మా కూటమి ప్రభుత్వం 9.13 లక్షల సీసీఆర్సీ కార్డులు మంజూరు చేసి పంట నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత వారికి కూడా రెండు విడత లుగా రూ.10 వేలు చొప్పున రూ.20 వేలు రాష్ట్ర నిధుల నుంచే ఇవ్వబోతున్నాం. అంతేకాదు గత ప్రభుత్వం కేవలం హామీ మాత్ర మే ఇచ్చింది..కానీ కూటమి ప్రభుత్వం రూ.4 వేల కోట్లతో ధరల స్థిరీకరణ ఏర్పాటు చేసి రైతుకు భరోసా కల్పించింది. రైతును దగా చేసిన జగన్‌రెడ్డి పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతన్న కళ్లలో నిజమైన ఆనందం చూసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

# న్యాయ వ్యవస్థను హేళన చేసేలా జగన్ వైఖరి

- వాయిదాకు హాజరవుతూ బలప్రదర్శన సిగ్గుచేటు
- బ్యానర్లతో ర్యాలీ ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే
- తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరు
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోవడం సాధ్యం కాదనే విషయం జగన్‌రెడ్డి గుర్తుంచు కోవాలని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో మీడి యాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి కోర్టుకు హాజరయ్యే నేపథ్యంలో బల ప్రదర్శన చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. 11 సీబీఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జ్‌షీట్లతో పాటు రూ.43 వేల కోట్ల కుంభ కోణానికి పాల్పడినట్లు తేలిన కేసులో జగన్ రెడ్డి ఏ1గా ఉన్నారు. అంతటి తీవ్రమైన ఆర్థిక నేరం కేసులో ఆరేళ్లుగా కోర్టుకు హాజర వ్వకపోగా..నేడు న్యాయస్థానం ఆదేశంతో హాజరవుతూ వందలాది మందితో ర్యాలీగా వెళ్లడం హేయం. రెండురోజులుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ రప్పా రప్పా అంటూ బ్యానర్లతో ర్యాలీ చేయడం ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే. జగన్‌రెడ్డిపై ఉన్నన్ని కేసులు దేశంలో ఏ నాయకుడిపైనా లేవు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కోకు పాల్పడ్డాడు. కంపెనీలను బెదిరిం చాడు. షెల్ కంపెనీలతో మనీ లాండరింగ్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్, యలహంక ప్యాలెస్, లోటస్ పాండ్, సాక్షి మీడియా, భారతి సిమెంట్స్ అన్నీ అక్రమాస్తులే. ఇలాంటి వ్యక్తి కోర్టుకు హారవ్వడం ఖర్చుతో కూడుకున్న పని అని ఇన్నాళ్లూ తప్పించుకున్నారు. ఇప్పుడు స్పెషల్ ఫ్లైట్‌లో వచ్చారు. ఇలాంటి క్రిమినల్స్ వెనుక జెండాలు పట్టుకుని తిరిగే వారు కూడా ఆలోచించాలి. జగన్ రెడ్డి సహా వైసీపీ నాయకుల అక్రమాలన్నీ బయటపడతాయి. జగన్ రెడ్డి లాంటి క్రిమినల్స్ విషయంలో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.



## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

తిరుపతి(చైతన్యరథం): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఏపీ దేవాదాయ శాఖ కార్యదర్శి హరి జవహర్‌లాల్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయు డు, జేఈవో వి.వీరబ్రహ్మం, సీవీఎస్వో కె.వి.మురళీకృష్ణ స్వాగతం పలికారు. అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంత రం ఆశీర్వాద మండపంలో అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం తిరుమలకు బయలుదేరా రు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అనం తపురం డీఐజీ సిమోషీ ఘోష్, టీటీడీ బోర్డు సభ్యులు జి.భాను ప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రోజులో రైతు సమస్య పరిష్కారం

- మంత్రి నాదెండ్ల ఫోన్.. స్పందించిన అధికారులు
- ధాన్యం కొనుగోలు కోసం వేగంగా చర్యలు
- ఆనందంలో భట్లపెనుమర్రు గ్రామ రైతాంగం



కృష్ణా జిల్లా భట్లపెనుమర్రు గ్రామం/మొవ్వ (చైతన్యరథం): పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సమస్యల పరిష్కారంపై తీసుకున్న చొరవకు రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తోంది. జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మించిన కృష్ణా జిల్లా మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో ఒక చిన్న రైతు చలసాని చంటిబాబు కోత కోసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలి? అనే ఆలోచనలతో ఒత్తిడికి గురయ్యారు. వివరాలు పరిశీలిస్తే ఆ రైతు సుమారు 7 ఎకరాల పంట కోయించి ధాన్యా న్ని ఇంటికి తరలించుకున్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రానికి చేరవేస్తా నని, దానిని కొనుగోలు చేయాలని అడగ్గా..గ్రామ వ్యవసాయ సహాయక ఉద్యోగి ప్రస్తుతానికి గోనె సంచులు లేవని..లారీలు కూడా రావడం లేదని సమయం పడుతుందని సూచించారు. దాంతో రైతు ఒక వ్యక్తితో తన సమస్యను పంచు కుని బాధపడ్డారు.

సదరు వ్యక్తి రైతు కష్టాన్ని మంత్రి టీమ్ సభ్యులకు చేరవేశారు. ఈ విషయం గురువారం ఉదయం మంత్రి దృష్టికి వాట్సాప్ ద్వారా వెళ్లింది. ఉదయం 10:15 నిమిషాలకు సదరు రైతుకు నేరుగా మంత్రి నుంచి ఫోన్ రావడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. మంత్రి మాట్లాడిన అర గంటలో జిల్లా యంత్రాంగం సదరు రైతు చలసాని చంటిబాబు కు వరుసగా ఫోన్లు చేసి సార్ మీ దగ్గరకు వస్తున్నాం.. మీ ధాన్యం మొత్తం మేము కొంటామని చెప్పారు. చెప్పిన విధంగానే తహసీల్దార్ ఆగమేఘాల మీద గ్రామానికి చేరుకుని రైతు పంట, కావాల్సిన గోనె సంచుల వివరాలు మొత్తం తెలుసుకుని గురు వారమే ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

మంత్రికి తన కష్టాన్ని చెప్పుకున్నానని..అధికారులే తన దగ్గరకు వచ్చి ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవడం ఆనందంగా ఉందని సదరు రైతు ఆనందం వ్యక్తం చేశారు. సమస్య ఇలా గంటల వ్యవధిలో పరిష్కారం అయిపోతుందనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు మంత్రి చొరవను అభినం దిస్తున్నారు.

**24 గంటల్లోపే ధాన్యం కొనుగోలుకు చర్యలు**

**- చలసాని చంటిబాబు, రైతు**

మంత్రి నాదెండ్ల మనోహర్ నాకు ఫోన్ చేస్తారని కలలో కూడా ఊహించలేదు. ఏ కష్టం ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పండి.. మీకు నేనున్నానంటూ నాలాంటి చిన్న రైతుకు మంత్రి ఫోన్ చేసి భరోసా ఇవ్వడం గతంలో మా గ్రామంలో జరగలేదు. జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు మొత్తం నా దగ్గరకు వచ్చి నా ధాన్యం మొత్తం కొంటామని నాకు అండగా నిలిచారు. 24 గంటలు తిరిగేలోపు నా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందంటే నమ్మలేకపోతున్నాను. సమస్యపై స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు.

# లక్ష్యానికి అనుగుణంగా పారిశ్రామికాభివృద్ధి

- ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయాలి
- క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు
- వారంలో ఒకరోజు కార్యాలయంలో ఉండాలి
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం
- పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష



అమరావతి (చైతన్యరథం): ప్రతి కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామికవేత్తను తయారు చేసే విధంగా అధికార యంత్రాం గం చైతన్య పరిచి పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించా లని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు. గురువారం సచివా లయంలోని రెండవ బ్లాక్‌లో ఉన్న సమావేశ మందిరంలో, పరిశ్రమల శాఖ అధికారులు, 26 జిల్లాల జనరల్ మేనేజర్లతో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు తగ్గట్టుగా..లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రతీ కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. క్షేత్ర స్థాయిలో రీజనల్ మీటింగ్స్ పెట్టి అవగాహన పెంచే విధం గా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బందికి తగిన శిక్షణ కూడా ఇచ్చే విధంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అనుసంధానం చేసి పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన చేయూతను ఇచ్చి, ఆలోచన నుంచి ఆచరణ వరకు పెట్టుబడిదా రులకు సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ విషయంలో ప్రతిఒక్కరూ అవగాహన పెంచు కోవాలని, హబ్ సేవలను సమర్థవంతంగా వాడుకోవాలని సూచించారు. వారానికి ఒకరోజు.. ఖచ్చితంగా సిబ్బంది అందరూ కార్యాలయంలో ఉండి జరిగే కార్యకలాపాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. ఔత్సాహికులకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు కాబోయే పరిశ్రమలపై అందరూ దృష్టి సారించాల న్నారు. ప్రతీ వారంలో శనివారం అధికారులు అందరూ అందు బాటులో ఉండాల్సిందేనని, రెండవ శనివారం మినహాయింపు ఉంటుందన్నారు. పారిశ్రామికవేత్తలను రిసీవ్ చేసుకునే విష యంలో జాగ్రత్తగా ఉండాలని, వాళ్లకు కావాల్సిన సహకారం ఇవ్వాలని సూచించారు. రుణ సదుపాయాలతో పాటుగా అనుమతుల విషయంలో అధికారులు అందుబాటులో ఉండి వివరిం చాలన్నారు. ఎక్కువ పరిశ్రమలు రావాలి అంటే మనం మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. ఆచరణలో ప్రభు త్వానికి ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు అవసరమైన మౌలిక వసతులు, మానవ వనరులను ఇచ్చేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించి ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, డైరెక్టర్ శుభమ్ బన్సాల్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొనగా, 26 జిల్లాల ఉన్నతాధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

# వన సమారాధనలో పాల్గొనడం సంతోషంగా ఉంది


- అవనిగడ్డ అంటేనే టీడీపీకి కంచుకోట
- సంస్థాగత బలోపేతంతో పార్టీని కాపాడుకోగలం
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అవనిగడ్డ(చైతన్యరథం): పట్టణంలో కార్తీక వన సమారాధనలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు ఒక చోట చేరడం సంతోషంగా ఉంది. అవనిగడ్డ అంటేనే మొదటి నుంచి టీడీపీకి కంచుకోట. పార్టీ అభ్యర్థిగా ఎవర్ని నిలబెట్టినా గెలిపించారు.. ఇప్పుడు కూటమి అభ్యర్థిని కూడా అదే స్ఫూర్తితో గెలిపించారు. తెలుగువారి ఆత్మాభి మానం నినాదంతో ఏర్పడి ఆత్మవిశ్వాసంతో ముందుకు కదులు తున్నాం. టీడీపీని దెబ్బతీయాలనే లక్ష్యంతో రాష్ట్రాన్ని ముక్కలు చేశారు.

మనం అధికారంలోకి వచ్చేసరికి ముఖ్యమంత్రి కూర్చో డానికి కుర్చీ కూడా లేని పరిస్థితి కల్పించారు. అయినా పట్టుదల తో రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధిలో పరుగులు పెట్టించాం. 2019-24 మధ్య జగన్ వచ్చి అభివృద్ధి లేకుండా చేశాడు. పరిశ్రమలు తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేశాడు. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టాలంటే భయపడే పరిస్థితి కల్పించారు. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి దూరం చేశారు. ఎప్పుడు టీడీపీ ఓడిపోయిన ప్రతిసారి రాష్ట్రం ఘోరంగా నష్టపో తుంది. అందుకు గత ఐదేళ్ల పాలన ప్రత్యక్ష నిదర్శనం.

పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేసుకోవడం ద్వారా మాత్రమే భవిష్యత్తు కాపాడుకోగలం. గ్రామ, మండల, పార్లమెంటు స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.

# కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డి విచారణ




హైదరాబాద్ (చైతన్యరథం): తిరుమల శ్రీవారు లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంలో టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని గురువారం సిట్ అధికారులు విచారించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో సిట్ అధికారులు దాదాపు ఏడు గంటలపాటు సుబ్బారెడ్డిని విచారించారు. కల్తీ నెయ్యి విషయంలో భిన్న కోణాల్లో వైవీ సుబ్బారెడ్డిని ప్రశ్నించారు. సుబ్బారెడ్డి పీఏ అప్పన్న స్టేట్‌మెంట్‌తోపాటు టీటీడీ బోర్డ్ చైర్మన్ హోదాలో టెండర్ల నిబంధనల సడలింపుపైనా ప్రశ్నలు సంధించారు. ఈ విచారణ అనంతరం స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. మరోసారి అవసరమైతే విచారిస్తామని వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం విచారణ చేపట్టిన అధికారులు మధ్యాహ్నం భోజన విరామానికి గంట సమయం ఇచ్చింది. అనంతరం మళ్లీ విచారణను కొనసాగించి దాదాపు 7 గంటలకు పైగా సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. గతంలో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న, టీటీడీ మాజీ ఈవో ఏవీ ధర్మారెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులను విచారణలో భాగంగా వెల్లడించిన డాక్యుమెంట్లు, స్టేట్‌మెంట్ల ఆధారంగా సిట్ అధికారులు విచారణ జరిపారు.

# బంగాళాఖాతంలో రేపటికి అల్పపీడనం

**- 27 నుంచి రాష్ట్రానికి భారీ వర్షసూచన**



అమరావతి (చైతన్యరథం): ఉపరితల ఆవర్తన ప్రభావంతో శనివారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ గురువారం వెల్లడించింది. ఇది పశ్చిమ -వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తదుపరి 48 గంటల్లో ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు అంటే.. గురు, శుక్ర, శనివారాల్లో.. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరి కోతల నేపథ్యంలో రైతులు ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. అలాగే పండిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని స్పష్టం చేసింది.

అత్యవసర సహాయం కోసం.. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 42 50101 సంప్రదించాలని రైతులకు విపత్తుల నిర్వహణ సంస్థ విజ్ఞప్తి చేసింది. ఇక శుక్రవారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

# అదే రప్పా..రప్పా ఉన్మాదం

## కోర్టుల ముందూ..

# ఆర్థిక ఉగ్రవాది బలప్రదర్శన!






- **బేగంపేట నుంచి నాంపల్లి కోర్టు వరకు ర్యాలీ పేరుతో రభస**
- **వెళుతున్నది కోర్టుకనే వెరపుకూడా లేకుండా జగన్ హంగామా**
- **కోర్టులను ప్రభావితం చేసే ఎత్తుగడ**

అమరావతి (చైతన్యరథం): ఆర్థిక ఉగ్రవాది జగన్ రెడ్డి.. కోర్టుల ముందు కూడా బల ప్రదర్శనకు దిగుతున్నాడు. వారి నాయకుడు వెళుతోంది కోర్టుకు! అక్రమ ఆస్తుల కేసులో జైలుకు వెళ్లి.. బెయిలుపై వచ్చి.. దాదాపు ఆరేళ్ల తర్వాత కోర్టుకు హాజరవుతున్నాడనే విషయం కూడా పట్టని వైసీపీ మూకలు గురువారం వైఎస్ జగన్‌కు స్వాగతం చెప్పే పేరుతో హైదరాబాదులో బేగంపేట నుంచి నాంపల్లి కోర్టు వరకు సృష్టించిన రభస కంపరం పుట్టించింది. పైపెచ్చు ర్యాలీలో 2029లో రప్పా రప్పా.. అంటూ ప్లకార్డులు ప్రదర్శించడం వారి శాడిజాన్ని చాటి చెప్పింది.

వేల కోట్ల రూపాయల అక్రమాస్తుల కేసులకు సంబంధించి పులివెందుల ఎమ్మెల్యే జగన్.. గురువారం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు హాజరయ్యాడు. సుదీర్ఘ విరామం తర్వాత.. ఆయన కోర్టు మెట్లు ఎక్కాడు. 2020లో ఒకే ఒక్కసారి ఆయన ముఖ్యమంత్రి హోదాలో కోర్టు ఆదేశాల మేరకు నాంపల్లికి వచ్చి.. కోర్టు విచారణకు హాజరయ్యాడు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రినని, తాను బయటకు వస్తే.. భారీ భద్రత కల్పించాల్సి ఉంటుందని, పైగా తాను నిరంతరం ప్రజలతో ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ.. విచారణకు హాజరు కాకుండా కోర్టునుంచి అనుమతి పొందాడు. ఇప్పుడు కోర్టు ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యాడు. అయితే.. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయం నుంచి కోర్టు వరకు ర్యాలీ పేరుతో బల ప్రదర్శనకు దిగాడు. ఎవరైనా కోర్టుకు వెళ్తుంటే.. ఎంతోకొంత బిడియపడతారు. కానీ, జగన్‌లో అలాంటిదేమీ కనిపించలేదు. ఏదో ప్రజాక్షేత్రంలోకి వెళుతున్నట్లుగా పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులను పిలిపించుకుని ర్యాలీగా తరలి వెళ్లాడు. దారి పొడవునా.. దండాలు పెట్టుకుంటూ ముందుకు సాగాడు.

### చట్టాలకు అతీతుడా..

భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం ఒకేలా ఉంటుంది. సంపన్నుడైనా, నిరుపేదైనా చట్టం ముందు అందరూ సమానమే. గతంలో భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు, అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, అరవింద్ కేజ్రివాల్ వంటి ముఖ్యమంత్రులు, మాజీలు వివిధ కేసుల్లో ఎటువంటి హడావుడి లేకుండా కోర్టులకు హాజరయ్యారు. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి చట్టాలకు అతీతుడిలా వ్యవహరించాడు. 11 సీబీఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జిషీట్లలో తీవ్రమైన ఆర్థిక నేరాల్లో ఏ1 గా ఉండి రూ.43 వేల కోట్లకు పైగా అవినీతిని దర్యాప్తు సంస్థలు నిర్ధారించిన కేసుల్లో ఆరు సంవత్సరాల తర్వాత కోర్టుకి హాజరవుతూ జగన్ రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. బేగంపేట విమానాశ్రయం నుంచి నాంపల్లి కోర్టు వరకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం, 2029లో రప్పా రప్పా.. నినాదాలతో ఫ్లెక్సీలు కట్టడం, ప్లకార్డులు ప్రదర్శించటం వైసీపీ మూకల ఉన్మాదానికి పరాకాష్టగా నిలిచింది. రప్పా, రప్పా.. అంటూ పుష్ప సినిమాలోని ఈ డైలాగులతో కూడిన ఫ్లెక్సీని గతంలో పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో ఓ యువకుడు ప్రదర్శించాడు. ఆ తర్వాత అతనిని పోలీసులు అరెస్టు చేశారు. అటువంటి వ్యాఖ్యలను జగన్ ఖండించకపోగా సినిమా డైలాగులు అంటే తప్పేంటి అంటూ సమర్థించాడు. దీంతో వైసీపీ మూకలు ఇక ఆగడం లేదు. ఎక్కడ జగన్ పర్యటన జరిగినా రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలను ప్రదర్శిస్తున్నారు. ఇప్పుడు కోర్టుకు వెళ్లే సమయంలో కూడా అటువంటి రాతలను ప్రదర్శించడం విమర్శలకు దారి తీసింది. క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తులు ఎవరైనా హోదాలతో సంబంధం లేకుండా న్యాయస్థానాల మార్గదర్శకాల ప్రకారం విచారణకు హాజరవ్వాలి. కానీ జగన్ రెడ్డి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు. గతంలో కోర్టుకు హాజరవ్వాలని ఆదేశాలు ఇస్తే తాను విజయవాడ నుంచి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు ప్రత్యేక చార్టర్డ్ విమానంలో రావటం గమనార్హం.

### తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్

నాంపల్లి సీబీఐ కోర్టుకు జగన్ రెడ్డి వస్తున్నాడు.. బలప్రదర్శన చేయాలి.. అంటూ గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం ఇవ్వడం వెనుక తాడేపల్లి ప్యాలెస్ పెద్దల డైరెక్షన్ ఉంది. పరోక్షంగా ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చి తాను కోర్టుకు వస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని కోర్టును తప్పుదారి పట్టించేందుకు చేసిన బలప్రదర్శన ఇది. 2004-09 మధ్య తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని క్విడ్ ప్రోకోలో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డాడు. 2019-24 మధ్య తానే అధికారంలో ఉండి రూ.3 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాడు.. తాడేపల్లిలో జగన్ రెడ్డి ఉంటున్న ఇంటి దగ్గర నుంచి లోటస్ పాండ్, బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్, సాక్షి టీవీ, సాక్షి పేపర్, భారతి సిమెంట్స్, సరస్వతి పవర్.. అన్నీ క్విడ్ ప్రోకోలో భాగంగా వచ్చినవే. జగన్ సొంతంగా సంపాదించి పెట్టిన కంపెనీ కానీ, కొన్న ఆస్తి కానీ ఒక్కటైనా ఉందా? జగన్ కంపెనీల్లో పెట్టిన పెట్టుబడులన్నీ మోసపూరితమే. పారిశ్రామికవేత్తలను బెదిరించి పెట్టుబడులు పెట్టించుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు కూడా అదే బెదిరింపు ధోరణితో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నాడు. ఆర్థిక నేరాల్లో ప్రధాన నిందితుడిగా ఉండి గత ఆరున్నర సంవత్సరాలుగా ట్రయల్ కోర్టుకు కూడా హాజరు కాకుండా కేసుల విచారణను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నాడు. విచారణ ముందుకు సాగనీయకుండా వాయిదా పిటిషన్లు, డిశ్చార్జి పిటిషన్లు వేస్తూ జాప్యం జరిగేలా చూసుకుంటున్నాడు. జగన్ అవినీతి సామ్రాజ్యం గురించి వాస్తవాలు బయటకు రాకూడదన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారన్నది బహిరంగ రహస్యమే. ఇప్పుడు కోర్టుకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఉత్తర్వులు ఇస్తే.. న్యాయవ్యవస్థకే సవాల్ విసిరేలా జగన్ రెడ్డి వ్యవహరించడం సిగ్గుచేటు. న్యాయవ్యవస్థ పట్ల జగన్ వ్యవహరిస్తున్న తీరు అక్షేపణీయం.

### కోర్టును ప్రభావితం చేసేందుకే..

జగన్ అధికారంలో ఉన్నప్పుడు 2019-24 మధ్య న్యాయస్థానాలను, న్యాయమూర్తులను దూషించడం, బెదిరిస్తూ అసభ్య పదజాలంతో పోస్టింగులు పెట్టించారు. ఇప్పుడు న్యాయవాదులను, కోర్టులను సవాల్ చేసేలా భారీ ర్యాలీతో కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లిలోని సీబీఐ కోర్టు వద్ద కూడా వైసీపీ మూకలు అత్యుత్సాహం ప్రదర్శించారు. కోర్టు సమీపంలో రోడ్డుపై గుంపులుగా చేరి నినాదాలు చేశారు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. జగన్ వస్తే జనం పోగవుతారు అనే సంకేతాలను ఇవ్వడానికి జన సమీకరణ చేసినట్లు, తద్వారా కోర్టుకు హాజరుకాకుండా ఉండవచ్చనే ఎత్తుగడ వేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన రభస, సృష్టించిన అలజడి సీబీఐ కోర్టును ప్రభావితం చేసేదిగా ఉందనే విమర్శలు వస్తున్నాయి. తానొక అరాచక శక్తిని, చట్టాలంటే గౌరవం లేని వాడినని, రాజ్యాంగం అంటే నమ్మకం లేనివాడిని స్వయంగా జగనే నిరూపించుకున్నట్లయింది. '2029లో 88 మ్యాజిక్ ఫిగర్ దాటిన తర్వాత గంగమ్మ జాతరే' అని ప్లకార్డులు ప్రదర్శించి న్యాయస్థానాలను బెదిరించే యత్నం కూడా చేశారు

### బెయిల్ రద్దు చేయాలి

వారం రోజుల సమయం అడిగి మరీ జన సమీకరణ చేశారు. జగన్ రెడ్డి బేగంపేట ఎయిర్ పోర్టులో లగ్జరీ విమానంలో దిగిన తర్వాత కొన్ని వందల మంది స్వాగతం పలికారు. అయితే వచ్చిన వారు ఎందుకు జగన్ రెడ్డి వైపు దూసుకెళ్లారో ఎవరికీ అర్థం కాదు. తోపులాట జరిగిందన్న ఫీలింగ్ కల్పించడానికి.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెటప్ అని అందరికీ అర్థమైపోతుంది. జగన్ కోసం తోసేసుకున్నారు అని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి ఈ ప్రహసనం నడిపించారు. కానీ ఈ రోజుల్లోనూ ఇలాంటివి నమ్మేవాళ్లు ఉంటారని జగన్ అండ్ కో అనుకోవడమే అమాయకత్వం. అసలు ఈ తోపులాట ఫాంటసీ ఏమో కానీ జగన్ రెడ్డి.. ఒక రకమైన మానసిక ఫోబియాతో.. ఎక్కడికి వెళ్లినా ప్లాన్ చేసుకుని జనాన్ని సమీకరించుకుని వెళ్తున్నాడు. 13 ఏళ్లుగా కండిషన్ బెయిల్‌లో ఉన్న ముద్దాయి బరితెగించి వ్యవహరించడాన్ని న్యాయస్థానాలు తీవ్రంగా పరిగణించి, బెయిల్ రద్దు చేసి, విచారణ పూర్తయ్యే వరకు రిమాండ్‌కు పంపి జైలులోనే ఉంచాలనే డిమాండ్లు వస్తున్నాయి.

# జగన్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ పిటీషన్ వేస్తా

**●పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న**



విజయవాడ (చైతన్యరథం): న్యాయవ్యవస్థలను కూడా తప్పుదోవ పట్టించే విధంగా కోర్టు హాజరు కాకుండా పన్నాగాలు పన్నిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ న్యాయనిపుణుల సలహా తీసుకుని పిటిషన్ వేస్తానని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తెలిపారు. ఆరేళ్ల తర్వాత నాంపల్లి సిబిఐ కోర్ట్ కు హాజరైందుకు ఎమ్మెల్యే జగన్ మోహన్‌రెడ్డి ఊరేగింపుగా వెళ్లిన ఉదంతాన్ని ఖండిస్తూ బుద్దా వెంకన్న గురునానక్ కాలనీలో ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ దేవుడు స్క్రిప్ట్ రాశాడంటూ తరుచూ అనే ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డికి ఆ భగవంతుడు నిజమైన స్క్రిప్ట్ ఈ రోజు రాశాడన్నారు. 2020లో సీఎంగా నాంపల్లి కోర్టులో హాజరైన జగన్ ఆరేళ్ల తర్వాత పులివెందుల ఎమ్మెల్యేగా హాజరు కావడమే నిజమైన స్క్రిప్ట్ అన్నారు. లక్షల కోట్లు దోచుకుని 11 ఈడీ కేసులు ఉన్న జగన్ ముద్దాయిగా కోర్టుకు హాజరు కావడంలో తప్పేముందన్నారు. కోర్టుకు సమయమిచ్చేలా ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి షెడ్యూల్ విడుదల చేయటం చూస్తే...న్యాయవ్యవస్థ పై ఎంత గౌరవం వుందో అర్ధమవుతుందన్నారు. న్యాయమూర్తి చెప్పినట్లు నిందితుడైన ఎమ్మెల్యే జగన్ నడుచుకోవాలా? కోర్టు హాజరయ్యే విషయంలో ఈ సమయానికి హాజరు అవుతానని షెడ్యూల్ ఇచ్చే అధికారం ఈడీ కేసుల్లో నిందితుడైన ఎమ్మెల్యే జగన్‌కి ఎక్కడ వుందంటూ ప్రశ్నించారు.

**మందీ మార్బలంతో హంగామా చేయడమా?**

కోర్టుకు వాయిదా వెళితే.. న్యాయమూర్తి పిలిచే వరకు సాయంత్రం అయినా వేచి ఉండాల్సిన పరిస్థితి వుంటుందన్నారు. కోర్టులో విచారణకు హాజరయ్యేందుకు వెళ్లిన జగన్ ఊరేగింపు అంటూ హడావుడి చేయటం ఎందుకంటూ ప్రశ్నించారు. మందీ మార్బలంతో హంగామా చేస్తే.. మళ్లీ వాయిదాకు హాజరు కాకుండా వుండేందుకు ఎమ్మెల్యే జగన్ అండ్ దొంగాల ముఠా పన్నిన పన్నాగం అన్నారు. కోర్టు అన్న కూడా లెక్కచేయకుండా జగన్ వ్యవహరిస్తున్నాడని, ఎమ్మెల్యే జగన్ లాంటి అవినీతి పరుడు సమాజంలో బయట వుండకూడదన్నారు. చేసిన తప్పులను ఒప్పుకుని చట్టప్రకారం జగన్ జైలుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కోర్టుకు ఒక్కడే వెళ్లాల్సి వున్నా దారి పొడవునా పెయిడ్ బ్యాచ్‌తో రెచ్చగొట్టేలా రప్పా రప్పా అంటూ నినాదాలు చేయించారని, రప్పా రప్పా అని ప్రజలను భయ పెట్టిన విధంగా... కోర్టులను కూడా భయ పెట్టాలని చూస్తున్నారని తెలిపారు. జగన్ కోసం స్వచ్ఛందంగా జనాలు వచ్చే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. ముందే నాయకులతో మాట్లాడుకుని... రోడ్లు మీదకు జనాలను డబ్బులు ఇచ్చి తెచ్చుకుంటున్నారన్నారు.

**పెయిడ్ బ్యాచ్‌తో శాంతిభద్రతలకు విఘాతం**

అక్రమ కేసులో చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చిన సమయంలో అర్ధరాత్రి లక్షల మంది రోడ్లమీదకు వచ్చారని, ఆయన విజయవాడ చేరుకోవడానికి 36 గంటలు పట్టిందన్నారు. కానీ ఎమ్మెల్యే జగన్ కోసం అలా అభిమానంతో వచ్చేవారు లేరంటూ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే జగన్ తన కోర్టు హాజరతై శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, కోర్టు హాజరు కాకుండా తప్పించుకునేందుకు తాడేపల్లి ప్యాలెస్ పథకరచన చేశాడన్నారు. హైదరాబాద్‌లో వైసీపీకి కార్యకర్తలు లేరని వారంతా పెయిడ్ బ్యాచ్ అంటూ స్పష్టం చేశారు. తను కోర్టు వస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని తెలియజెప్పటానికి ఎమ్మెల్యే జగన్ ఇలాంటి డ్రామాలు ఆడించాడని మండిపడ్డారు. కోర్టును తప్పుదోవ పట్టించడానికే ఎమ్మెల్యే జగన్‌పెయిడ్ బ్యాచ్‌ను రంగంలోకి దించాడన్నారు. తను కోర్ట్‌కి వస్తే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని చెప్పిన ఎమ్మెల్యే జగన్, స్పెషల్ ఫ్లైట్‌లో ఎందుకు వచ్చాడో సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని భయభ్రాంతులకు గురిచేసిన జగన్.. ఇప్పుడు ఎమ్మెల్యేగా కూడా జనాలను భయపెట్టాలని చూస్తున్నాడన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు కష్టపడి ఏపీకి పెట్టుబడులు తీసుకువస్తుంటే... చూసి ఓర్వలేక పోతున్నాడని మండిపడ్డారు.

# మారుతున్న కాలంలో సాంకేతికత యంత్రాలపై పాడి రైతులు పట్టుసాధించాలి

**● పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తాం : ఎమ్మెల్యే చింతమనేని**



దెందులూరు (చైతన్యరథం): మారుతున్న కాలంలో సాంకేతికత, యంత్రాలు మాత్రమే కాకుండా, గ్రామాల్లో పశు గణాభివృద్ధి కూడా మరింత అధికంగా జరగాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, అందుకు తగిన విధంగా రైతులను, పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పెదపాడు మండలంలోని పలువురు రైతులు పశువుల పెంపకందారులు తమకు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి అందించేలా చూడాలంటూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి వినతిపత్రం అందించగా వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహకారం అందించేలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి తొలివిడతగా పెదపాడు మండలంలోని 105 మంది రైతులకు పశువుల పెంపకందారులకు "ప్రధానమంత్రి కిసాన్ క్రెడిట్ కార్డ్" ద్వారా ఎటువంటి హామీ లేకుండా అతి తక్కువ వడ్డీకి సగటున రెండు లక్షల రూపాయల రుణాలను మంజూరు చేయించారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పీఎం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మంజూరైన చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... దెందులూరు నియోజకవర్గం అత్యధిక శాతం గ్రామీణ వాతావరణం కలిగిన నియోజకవర్గం అని, అందువల్ల అధిక సంఖ్యలో రైతులు పశువుల పెంపకం దారులు ఎక్కువగా జీవిస్తూ ఉంటారని, అటువంటి వారికి కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాల తాను అండగా నిలుస్తూ పాలన కొనసాగిస్తున్నామని, మారుతున్న కాలంలో టెక్నాలజీ, వాటి పరికరాలు ఎంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సరే ప్రజల నిత్య జీవన విధానాల్లో పాడి పశువులు, పంటలు ప్రాధాన్యత ఎంతో ఎక్కువ అని, ఈరోజుల్లో ప్రజల పాడి అవసరాలను తీర్చడానికి పశుగణాభివృద్ధి మరింతగా పెరగాల్సిన ఆవశ్యకత ఉందని అందుకు రైతులకు పసు పెంపకం దారులకు పూర్తిస్థాయిలో కూటమి ప్రభుత్వం ప్రోత్సహించి అండగా నిలుస్తుందని తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది కూడా రైతులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు అందించే కార్యక్రమాలను వివరిస్తూ అదే విధంగా పశువులకు సంబంధించిన వైద్య విధానాలను పాడి అభివృద్ధి చేయాల్సిన అంశాలపై గ్రామాల్లో రైతులకు పసుపు పెంపకం దారులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.

# మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం... సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కొయ్యలగూడెం (చైతన్యరథం): అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా అన్నదాతలకు ఏటా ఆర్థిక సాయం చేస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని బయ్యనగూడెంలో కూటమి నాయకులు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రెండో విడతగా జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దీనిలో భాగంగా బయ్యనగూడెం సొసైటీ వద్ద రైతులు, లబ్దిదారులతో కలిసి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మద్దు బాలనాగేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, భాజపా మండల ప్రధాన కార్యదర్శి బాలం నరేష్, సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే సహకార పరపతి సంఘాల లక్ష్యం

**●నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**




గన్నవరం (చైతన్యరథం): గ్రామాలలో రైతుల అభివృద్ధే ధ్యేయంగా వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పనిచేయాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ఈరోజు సాయంత్రం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాల్‌లో శ్రీ నేతాజీ వ్యవసాయ సహకార పరపతి సంఘం పిఏసిఎస్ అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు అధ్యక్షతన సంఘం పరిధిలోని రంగన్నగూడెం, సింగన్నగూడెం, కోడూరుపాడు, ఉమామహేశ్వరపురం, శోభనాద్రి పురం గ్రామాల రైతులతో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో రైతు అవగాహన సదస్సు నిర్వహించి సంఘం పరిధిలో ఇస్తున్న వ్యవసాయ రుణాలు అమలు చేస్తున్న పథకాలపై పూర్తిగా చర్చించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో అతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ 1978లో ఆళ్ళ రామయ్య దాతృత్వంతో ప్రారంభమైన శ్రీ నేతాజీ వ్యవసాయ సహకార పరపతి సంఘం 20 కోట్ల టర్నోవర్‌తో 892 మంది సభ్యులతో 536 మంది రుణ గ్రహీతలతో మండలంలోనే అగ్రభాగాన ఉందని, రైతులకు రైతునేస్తం, కర్షకమిత్ర పంట రుణాల విషయంలో జాప్యం జరగకుండా రుణాలకు కావలసిన పత్రాలను ఒక చెక్ లిస్టు ద్వారా ముందే ఖాతాదారులకు తెలియజేసి రుణాలు త్వరగా మంజూరు చేయడానికి కృషి చేయాలని పిఏసిఎస్ సిబ్బందికి మరియు సహకార శాఖ అధికారులకు సూచించారు.

# విశాఖలో అమానుషం... శిశువును ముక్కలుగా చేసి కాలువలో పడేసిన దుండగులు

విశాఖలో అమానుషం.. అప్పుడే పుట్టిన శిశువును ముక్కలుగా చేసి కాలువలో పడేశారు దుండగులు. కంచరపాలెం సంజీవయ్య కాలనీలో వెలుగులోకి వచ్చిన దారుణ జరిగిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. కొండవాలు ప్రాంతంలోని కాలువలో శిశువు శరీర భాగాలు కనిపించాయి. కాళ్ళు, చేతులు, శరీర భాగాలు ముక్కలుగా లభించాయి. కానీ తల భాగం కనిపించలేదు. గుర్తించలేని విధంగా శరీర బాగాలున్నాయి. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అప్పుడే పుట్టిన శిశువు గా గుర్తించారు.

గురువారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో కొండవాలు నుంచి మెట్లు దిగుతూ తాతతో కలిసి ఓ చిన్నారి వస్తోంది. కాలువలో శిశువును చూసిన ఓ చిన్నారి బొమ్మ అనుకుంది. కాలువలో చూసి 'తాత బొమ్మ కావాలి' అని అడిగింది చిన్నారి. బురదలో ఉన్న బొమ్మ ఎందుకమ్మా అని చెప్పాడు తాత సింహాచలం. కాలువలో తొంగి చూసేసరికి శిశువు శరీర భాగాలు ఉన్నట్టు గుర్తించాడు పెద్దాయన సింహాచలం. స్థానికులను అప్రమత్తం చేసి పోలీసులకు సమాచారం అందించారు. గతంలో ఎప్పుడూ చూడని ఘటన చూసిన సంజీవయ్య కాలనీ వాసులు.. శిశువు కాలువలో శరీర భాగాలు చూసి తీవ్ర ఆందోళన చెందారు. అర్ధరాత్రి కుక్కలు అరిచాయని.. ఆ సమయంలోనే ఎవరో పడేసి ఉంటారని అంటుంది స్థానికంగా ఉన్న ఓ మహిళ. శిశువు వద్దనుకుంటే ఎవరికైనా దత్తత గానీ, అనాధ ఆశ్రమంగాని ఇస్తే బాగుండేదని.. ఇలా అమానుషంగా ఇలా చేయాలన్న ఆలోచన దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**రంగంలోకి దిగిన ఫోరెన్సిక్ టీం..**

రంగంలోకి దిగిన ఫోరెన్సిక్ బృందం.. శిశువు శరీర భాగాలు లభించిన చోట క్లూస్ సేకరించారు. శరీర భాగాలను సేకరించి పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు కంచరపాలెం సిఐ రవికుమార్. స్థానికంగా ఉన్న గర్భిణీల వివరాలు ఆరా తీయాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. స్థానికుల పనా..? బయట నుంచి ఎవరైనా వచ్చి ఇక్కడ పడేసి వెళ్లిపోయారా అనేదానిపై తేలాల్సి ఉందన్నారు. పోస్టుమార్టం నిర్వహించి.. అనుమానితులతో శిశువు డిఎన్ఏ ఆధారంగా ఆ శిశువు ఎవరిది అనేది తెలుస్తుందన్నారు సిఐ రవికుమార్.

## కాటూరి మెడికల్ కాలేజీ ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం, శావల్యాపురం మండలం, కారుమంచి గ్రామం నందు గురువారం ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కాటూరి మెడికల్ కాలేజ్ వారి ఉచిత మెడికల్ క్యాంపును లాంఛనంగా ప్రారంభించారు. జీవీ మాట్లాడుతూ... పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు కాటూరి మెడికల్ కాలేజ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కాటూరి మెడికల్ కాలేజీ వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని, గ్రామస్తులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఈ కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్‌పేటలో ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణంలోని బాప్టిస్ట్‌పేటకు చెందిన బుల్లా రమేష్ బాబుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1,03,132 విలువైన చెక్కును టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారునికి అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి కొదమల సురేష్ బాబు, సీనియర్ నాయకులు పోలుమాట్ల ప్రేమ్ కుమార్, 15వ వార్డు అధ్యక్షులు మాతంగి రవి కిరణ్, సెక్రటరీ బుల్లా పిచ్చయ్య, బుల్లా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల చొరవతో- రైతు సమస్య పరిష్కారం

**●సమాచారం అందిన వెంటనే మంత్రి ఎంట్రీ**

**●కదిలిన యంత్రాంగం...ఒక్క రోజులో సమస్య పరిష్కారం**

**●ఆశ్చర్యం, ఆనందంలో రైతాంగం**

కృష్ణా/ భట్లపెనమర్రు (చైతన్యరథం): రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మంత్రి తీసుకున్న చొరవకు యావత్ గ్రామం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలైందంటే అతిశయోక్తి కాదు. కృష్ణాజిల్లా, మొవ్వమండలం, భట్లపెనుమర్రు గ్రామంలో ఒక చిన్న రైతు తాను పండించిన ధాన్యం అమ్ముకునే ప్రక్రియలో అధికారుల సహాయసహకారాలు లభించక నిన్న తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. కోతకోసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలి? అనే ఆలోచనలతో అటూ, ఇటూ తిరుగారు. ఈ క్రమంలో తన కష్టాన్ని ఒక వ్యక్తికి చెప్పుకున్నారు. సదరు వ్యక్తి రైతు కష్టాన్ని మంత్రి టీమ్ సభ్యులకు చేరవేశారు. ఈ విషయం గురువారం ఉదయం మంత్రి దృష్టికి వాట్సాప్ ద్వారా వెళ్లింది. గురువారం ఉదయం 10:15నిమిషాలకు సదరు రైతుకు నేరుగా మంత్రి నుండి ఫోన్...దెబ్బకు రైతు ఖంగుతిన్నాడు. నాకు మంత్రి ఫోన్ చేయడం ఏంటి? అని ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇంతకీ అసలు ఏం జరిగింది అంటే.....

జాతీయపతాక రూపశిల్పి శ్రీ పింగళి వెంకయ్యగారు జన్మించిన గ్రామం భట్లపెనుమర్రు గ్రామం. ఈ గ్రామానికి చెందిన చలసాని చంటిబాబు అనే చిన్న రైతు 14ఎకరాల్లో వరి పండించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటను మెషీన్లతో కోయించడం ప్రారంభించారు. నిన్న సుమారు 7 ఎకరాల పంట కోయించి, ధాన్యాన్ని ఇంటికి తరలించుకున్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రానికి చేరవేస్తానని, దానిని కొనుగోలు చేయాలని అడగ్గా...గ్రామ వ్యవసాయ సహాయక ఉద్యోగి ప్రస్తుతానికి గోనె సంచులు లేవని జవాబిచ్చారు. లారీలు కూడా రావడం లేదని సమయం పడుతుందని సూచించారు. రైతుకు ఏం చేయాలో దిక్కుతోచలేదు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో తన సమస్యను పంచుకుని బాధపడ్డారు. ఈ విషయం ఏదో ఒక విధంగా మంత్రి టీమ్ దృష్టికి చేరింది. మంత్రికి ఈ రైతు సమస్య ఈ రోజు ఉదయం వాట్సాప్ ద్వారా చేరింది. రైతు వివరాలన్నీ మంత్రి పరిశీలించి... సదరు రైతు చలసాని చంటిబాబుకి మంత్రి స్వయంగా ఫోన్ చేశారు. మీ సమస్య ఏంటి అండి? అని అడిగారు. రైతు తన గోడు మొత్తం వెళ్లబుచ్చారు. మీరు అధైర్యపడొద్దు.. మీకు నేను ఉన్నానని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రిగారికి తన కష్టాన్ని చెప్పుకున్నానని....అధికారులే తన దగ్గరకు వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని సాటి రైతులకు సదరు రైతు చంటిబాబు చెప్పడం....అధికారులు తన వద్దకు వచ్చి ఇస్తున్న మర్యాదను చూసి గ్రామంలోని రైతాంగం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలయ్యారు.

## న్యూ జీజీహెచ్ సమస్యలను పరిష్కారిస్తాం : ఎంపీ కేశినేని

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ కొత్త ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని నెలకొని వున్న సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి, ఆ సమస్యలను పరిష్కరిస్తాం. ప్రజలకు మరింతగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ న్యూ జీజీహెచ్ లోని వసతులు, సదుపాయాలు, రోగులకు అందుతున్న వైద్యం విధానం తెలుసుకునేందుకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం న్యూజీజీహెచ్‌లోని పలు విభాగాలను పరిశీలించి, సూపరింటెండెంట్ ఎ .వెంకటేశ్వరరావు, పలు విభాగాల హెచ్.వో.డిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీ కేశినేని శివనాథ్‌కు గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ స్వాగతం పలికారు. ఇక సమీక్షా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ కు డాక్టర్లు, హెచ్.వో.డి ఆసుపత్రికి కావాల్సిన అత్యాధునిక వైద్య పరికారాల గురించి వివరించారు. అలాగే ఆసుపత్రి ఆసుపత్రి అభివృద్ధి, నూతన భవన నిర్మాణం, రోగులకు మెరుగైన వసతులపై కూడా చర్చించారు. తనని కలిసిన నర్సింగ్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ ఎ .వెంకటేశ్వరరావు , ఇతర వైద్యాధికారులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ఆసుపత్రిలోని క్యాజువల్టీ వార్డ్, ఎమర్జెన్సీ వార్డ్ పరిస్థితులను పరిశీలించారు. స్వయంగా రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల, ఆసుపత్రిలో వున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రోగులకు, చికిత్స పొందుతున్న పేషంట్స్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూపరింటెండెంట్ కి ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. ఆసుపత్రికి అభివృద్ధికి సంబంధించిన నివేదిక తయారు చేసి ఇవ్వాల్సిందిగా సూపరింటెండెంట్ ను ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు.



## గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలి

గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలు అన్నిటిని డిజిటలైజేషన్ చేసి గ్రంథాలయాల్లో నిక్షిప్తమైన విజ్ఞానాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం గన్నవరం గ్రేడ్-1 గ్రంథాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయటం ద్వారా గ్రంథాలయాల్లోని విలువైన సంపదను భావి భారత పౌరులకు అందించగలుగుతామన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని దీని నివారించేందుకు డిజిటలైజేషన్ ఒక్కటే మార్గం అన్నారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో ఉద్యమాల విశేషాలను ప్రజల చేరవేసి, వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడేవన్నారు. 2000 సంవత్సరం వరకు గ్రంథాలయాలకు పాఠకుల ఆదరణ బాగుండేదని అనంతరం సాంకేతిక పరిజ్ఞాన ఉపందుకోవటంతో గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అందరూ శాసనసభ ఆవరణలోని గ్రంథాలయానికి వెళ్లి సీనియర్ నాయకుల ప్రసంగాలను తెలుసుకోవాలని ఎన్.డి.ఏ ఎమ్మెల్యేల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు యార్లగడ్డ తెలిపారు.



## కూటమి ప్రభుత్వ సహకారంతో రూ.34 లక్షలతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించాం

**●గత అవినీతి మంత్రి డబ్బుయావలో పడి ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా విస్మరించారు**

**●విషపూరిత మద్యాన్ని ఏరులై పారించి.. స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను నిర్లక్ష్యం చేశారు**

**●త్వరలోనే ఎంపీ కృష్ణదేవరాయలుతో కలిసి ఫిల్టర్ బెడ్లు ప్రారంభిస్తామన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడలేని గత పాలకులు, విషపూరిత కల్తీ మద్యాన్ని ఏరులై పారించి అమాయకుల ప్రాణాలు తీసి తమ ఖజానా నింపుకోవడంలో మాత్రం ప్రపంచస్థాయిలో పేరుపొందారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 30 వేల జనాభా ఉన్న గణపవరం గ్రామానికి పరిశుభ్రమైన తాగునీరు అందించడం గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రికి చేతకాలేదన్న ప్రత్తిపాటి.. డబ్బు యావతో ప్రజల ప్రాణాల్ని గాలికి వదిలేసి, ఆరోగ్యశాఖను అనారోగ్యానికి కేరాఫ్‌గా మార్చారని మండిపడ్డారు. గురువారం ఆయన కూటమినాయకులతో కలిసి గణపవరం గ్రామ తాగునీటి అవసరాలకోసం ఏర్పాటు చేయించిన తాగునీటి ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. వాటి పనితీరును గమనించిన ప్రత్తిపాటి.. అనంతరం ప్రజలతో మాట్లాడి నీటి సరఫరాపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**డబ్బుయావ తప్ప ప్రజల గురించి ఆలోచించలేదు**

అవినీతి మంత్రి చేతిలో ఆరోగ్య శాఖ ఉన్నాకూడా ఏనాడూ ప్రజల కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేకపోయారని, తమ జేబులు నింపే పనులకు మాత్రమే ప్రాధాన్యమిచ్చి.. డబ్బుయావతో చివరకు గెలిపించిన ప్రజల్ని గాలికి వదిలేశారన్నారు. డబ్బుయావ తప్ప గత పాలకులకు ఏనాడూ ప్రజల ఆరోగ్యం.. వారి సుఖసంతోషాలు గుర్తురాలేదని ప్రత్తిపాటి తెలిపారు.

**పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ చొరవతో రూ.34 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కరించాం**

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రూ.34 లక్షల నిధులు కేటాయించి నూతన ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ సహకారంతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమైందన్నారు. సాంకేతిక సమస్యల్ని అధిగమించి మరీ కృష్ణతేజ ప్రజలకు మేలు చేశాడన్నారు. తాగునీటి సరఫరా పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో చేర్చామని, భవిష్యత్‌లో నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి తెలిపారు. ఎంపీ కృష్ణదేవరాయలుని సంప్రదించి, వారితో కలిసి త్వరలోనే నూతన ఫిల్టర్ బెడ్లు ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు.



# ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత

## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, చైతన్యరథం): వెంకటగిరి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. గురువారం ఆకస్మిక తనిఖీకి వెళ్లిన ఎమ్మెల్యే, అక్కడి సిబ్బంది హాజరు, రోగులకు అందిస్తున్న చికిత్స, మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులను సమగ్రంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మందుల సరఫరా ఎలా ఉందో, డాక్టర్లు సమయానికి అందుబాటులో ఉన్నారా, లేదా అన్న వివరాలు కూడా తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం ఖరీదైన మందులను రోగులకు అందుబాటులోకి తీసుకువచ్చిందని చెప్పారు. గుండెకు సంబంధించి రూ 50 వేలు విలువ చేసే మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామన్నారు. వీటిని సకాలంలో రోగులకు వినియోగించి ప్రాణాలు కాపాడాలని కోరారు. "ప్రజారోగ్యమే మా మొదటి ప్రాధాన్యత. నాణ్యమైన వైద్యం ప్రతి ఒక్కరికీ ఉచితంగా అందాలి. హాస్పిటల్ పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ ఉండకూడదు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన తప్పనిసరి" అని స్పష్టం చేశారు. ఆస్పత్రి లోపాలను వెంటనే సరిచేయాలని, ప్రజలకు ఇబ్బందులు రాకుండా వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులు, వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వైద్య సేవల నాణ్యత పెంపుపై పలు సూచనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

## ప్రమాదబీమా మంజూరు లేఖ అందజేసిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, (చైతన్యరథం): కనిగిరి మండలం పునుగోడు గ్రామానికి చెందిన తోక చిన్న నరసయ్య ఈ ఏడాది మార్చి 1న సింగిల్ ఫేస్ కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడటం వలన దురదృష్టవశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ప్రమాదబీమా సహాయం బాధిత కుటుంబానికి మంజూరు చేశారు. సంబంధిత పత్రాన్ని శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా, ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమాకాంత్ సమక్షంలో, మృతుడు నరసయ్య భార్య తోక సుబ్బరత్తమ్మ కి అందజేశారు. గతంలో కూడా కనిగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైన సందర్భాల్లో వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున పరిహారం అందజేసి అండగా నిలిచిన విషయాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ఉమాకాంత్, అసిస్టెంట్ ఇంజనీర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప్పుటేరుపై వంతెన పునర్నిర్మాణానికి నిధులివ్వండి

## జలవనరుల మంత్రి నిమ్మలకు కోవూరు ఎమ్మెల్యే వినతిపత్రం



కోవూరు, (చైతన్యరథం): ఇందుకూరు పేట మండలంలోని సముద్ర తీర గ్రామాలైన గంగపట్నం, పల్లిపాళెం, మైపాడు గ్రామాలను అనుసంధానం చేసే పల్లిపాళెం ఉప్పుటేరు పై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి 14 కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో మొమరాండం అందచేశారు. 2021లో నివార్ తుపానుతో భారీ వరదల కారణంగా వంతెన ధ్వంసం అయిన విషయాన్ని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. వరదల్లో బ్రిడ్జి కొట్టుకుపోయాక పొలాలకు వెళ్లే రైతులు, సముద్రంలో వేటకెళ్లే మత్స్యకారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తీవ్ర యిబ్బందులు పడుతున్నారని తెలిపారు. గంగపట్నం, పల్లిపాళెం, మైపాడు గ్రామాల ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని పల్లిపాళెం ఉప్పుటేరు బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. కనిగిరి రిజర్వాయర్ షట్టర్లు, సదరన్ ఛానల్, ఈస్టర్న్ ఛానల్, పైడేరు ఎస్కేప్ ఛానల్ దెబ్బతిన్న షట్టర్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయవలసిందిగా ఆమె మంత్రి నిమ్మలకు మనవి చేశారు. పెన్నా డెల్టా పరిధిలోని సాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో పాటు పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి కూడా మంత్రిని కలిశారు.

# సమష్టి శక్తితో గ్రామస్వరాజ్య సాధన

## టీడీపీ కార్యకర్తలకు ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పిలుపు



కలిగిరి, (చైతన్యరథం): కలిగిరి మండలంలోని పలు పంచాయతీల్లో గ్రామ కమిటీ కార్యక్రమాల్లో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. పోలంపాడు, ఏపీనాపి, రావులకొల్లు, తూర్పు దూబగుంట, చిన్న అన్నలూరు, కృష్ణారెడ్డి పాలెం పంచాయతీల్లో నిర్వహించిన సమావేశాల్లో గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని, గ్రామ స్వరాజ్యాన్ని లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశాల్లో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూమి అనుబంధ సమస్యలు మౌలిక వసతుల లోపాలు సీసీ రోడ్ల ఏర్పాటుత్రాగునీటి సమస్యవిద్యుత్ సరఫరా అంతరాలువంటి అనేక ప్రజావ్యవహార సమస్యలను వివరంగా తెలియజేశారు. ప్రజల వినతులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే ప్రతి సమస్యకూ త్వరితగతిన పరిష్కారం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. తర్వాత మండల, గ్రామ స్థాయి తెలుగుదేశం నాయకుల సమక్షంలో గ్రామ కమిటీలను క్రమబద్ధంగా ఎంపిక చేసి పార్టీ బలపరిచే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ అభివృద్ధి, పార్టీ బలోపేతం రెండూ సమానంగా కొనసాగాలని ఆయన సందేశం ఇచ్చారు. గ్రామ సందర్శన సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఘనంగా ఆహ్వానిస్తూ శాలువాలతో సత్కరించడం ద్వారా తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డి బెయిల్ రద్దు చేసి జైల్లో వేయాలి

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్



అమరావతి, (చైతన్యరథం): జగన్ ప్లాన్ ప్రకారమే హైదరాబాదులో వైసీపీ శ్రేణులు అరాచకం సృష్టించారని ఎయిర్ పోర్టు వద్ద వైసీపీ శ్రేణుల హంగామా చేసి కోర్టుకు రాకుండా జగన్ ప్లాన్ చేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌కు కండిషన్ బెయిల్ రద్దుచేసి ఆయన జైలుకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాదులో జగన్ వ్యవహరించిన తీరు చూస్తే జగన్ కోర్టుకు హాజరయ్యేందుకు హైదరాబాదులో జగన్ నటించిన తీరు ప్రజలు అసహ్యించుకున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌కు కార్యకర్తలు భారీగా రావాలని ముందే వైసీపీ సంకేతాల పంపారని ఆరోపించారు. కోర్టుకు హాజరయ్యేటప్పుడు ఈ బల ప్రదర్శన ఏ ఆయన మండిపడ్డారు. తాను వస్తే భద్రతా సమస్యలు తప్పవంటూ. వ్యక్తిగత హాజరు నుంచి తప్పించుకునే ఎత్తుగడ జగన్ వేశాడని ఆయన విమర్శించారు. న్యాయ వ్యవస్థను అవమానించటం అలవాటుగా జగన్ రెడ్డి మార్చుకున్నాడని అక్రమ ఆస్తుల కేసులో కోర్టులను శాసించేలా వ్యవహరించారని ఆయన విమర్శించారు. ఆరేళ్ల తర్వాత కోర్టుకు వెళ్ళనున్న సందర్భంలోనూ తన అహంకారాన్ని ప్రదర్శించేలా జగన్ తీరు ఉందని ఆయన మండిపడ్డారు. 20వ తేదీన హైదరాబాదులో సీబీఐ కోర్టుకు వెళ్ళనున్న జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుండి జనాన్ని హైదరాబాదుకు తరలించి హంగామా చేయడం దుర్మార్గం అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 75 ఏళ్లలో కోర్టుకే షెడ్యూల్ ఇచ్చిన వారు లేరంటూ న్యాయ నిపుణులు విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు న్యాయ వ్యవస్థ పట్ల జగన్‌కు ఎప్పుడు చిన్న చూపే ఉందంటూ తెలుగు రాష్ట్రాల్లోని చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు. తన హయాంలో న్యాయమూర్తుల పైన వ్యక్తిగత విమర్శలు చేయించిన జగన్ న్యాయస్థానాలను వైసీపీ నేతలు అవమానించడం దూషించడంపై నాడు ఏకంగా సీబీఐ దర్యాప్తు అరెస్టులు అయినా తీరు మార్చుకోని వైసీపీ నేతలు జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష నేత హెూదాలో 2019 మార్చిలో కోర్టుకు వెళ్లిన జగన్ ఆ తర్వాత సీఎం హెూదాలో 2020 జనవరిలో కోర్టు బోను ఎక్కాడన్నారు. 12 ఏళ్లగా బెయిల్‌పై బయటే తిరుగుతున్న జగన్ రెడ్డి ఆయనకు ఒక న్యాయం ఇతరులకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. చూశారని ఆయన విమర్శించారు.



మున్సిపల్ మంత్రి డాక్టర్ నారాయణను సచివాలయంలోని వారి కార్యాలయంలో మర్యదపూర్వకంగా కలసి ఒంగోలు నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయనకు వివరిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

# టీడీపీలోనే కార్యకర్తల సంక్షేమం

## టీడీపీ బీమా మంజూరు పత్రం అందజేసిన మంత్రి సవిత



పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గంలోని పరిగి మండలం, పెదరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాగరాజు ఇటీవల ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా ఉన్న నాగరాజు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నుండి ప్రమాద బీమా నిధిగా రూ.5 లక్షల సాయం మంజూరైంది. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత సంబంధిత పత్రాలను వ్యక్తిగతంగా నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండండి, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, కార్యకర్తల సంక్షేమం, భద్రతే తెలుగుదేశం పార్టీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో బీమా మంజూరైందని పేర్కొన్నారు.

# పుట్టపర్తి రహదారులను ఎన్‌హెచ్ 44తో అనుసంధానించండి

## కేంద్ర ఉపరితల రవాణా మంత్రి గడ్కరీకి టీడీపీ నేతల వినతి



పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి నుండి పెనుగొండ, మడకశిర, గుడిబండ, అమరాపురం మండలాల సుమారు 160కిలోమీటర్ల వరకు రోడ్లను జాతీయ రహదారి-44కు కర్ణాటకలోని హిరియూర్ వరకు అనుసంధానించాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని మడకశిర శాసనసభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు కోరారు. పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తికి వచ్చేసిన కేంద్రమంత్రి గడ్కరీని మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు రాజు, పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి ఇతర నాయకులు కలిశారు. రోడ్లను అనుసంధానించాలని కోరుతూ నితిన్ గడ్కరీకి ఎమ్మెల్యేలు, మంత్రులు కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ ప్రాంతాల్లో దీర్ఘకాలికంగా ఉన్న రోడ్ల సమస్యలను గడ్కరీకి వివరించారు. తమ వినతిపత్రాన్ని పరిశీలించాలని, తమ ప్రాంతం ప్రజల కోరికను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బృహత్తర ప్రణాళికతో వక్ఫ్‌బోర్డుకు భారీగా ఆదాయం



నెల్లూరు, (చైతన్యరథం): విజయవాడలోని కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 8 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఇటీవల సౌదీ అరేబియాలో మృతి చెందిన 42 మందికి సంతాపంగా ప్రత్యేక దువా ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బోర్డ్ సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండాల పై ఏకగ్రీవ తీర్మానం చేసి, పలు మ్యానేజింగ్ కమిటీలు, ముతవల్లీలను నియమించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల్లో 20 కోట్లకు పైగా చేపట్టనున్న మెగా డెవలప్మెంట్ ప్లాన్స్ ను ఎన్సీపీఈ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు వక్ఫ్ ప్రాపర్టీస్ యుటిలైజేషన్ ప్లాన్ ను బోర్డ్ సభ్యులకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పలు వక్ఫ్ స్థలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు బోర్డు అంగీకరించిందని వాటికి సంబంధించి 20 కోట్లకు పైగా మెగా డెవలప్మెంట్ ప్లాన్స్ వివరాలను ఎన్సీపీఈ సంస్థ ప్రతినిధులు వివరించారని తెలిపారు. సదరు ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ప్రభుత్వం అనుమతి, సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ ప్రణాళికలు అమల్లోకి వస్తే, వక్ఫ్ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని, ముస్లిం సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఒక వక్ఫ్ సంస్థ నిధులను రుణంగా తీసుకుని, మరొక వక్ఫ్ సంస్థ ఆస్తుల అభివృద్ధికి ఉపయోగించేలా తీర్మానించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులను కాపాడుతూ వాటి ద్వారా సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను చేపడతామని తెలిపారు. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసన మండలి సభ్యులు రుహుల్లా, శాసనసభ్యుడు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మొహమ్మద్ అలీ వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.



# కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రజాదర్బార్

## వెల్లువెత్తిన వినతిపత్రాలు

కడప, (చైతన్యరథం): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన పలువురు ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డికి అందజేశారు. వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ దిశానిర్దేశం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ప్రజల సమస్యల పరిష్కారాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతానని మాధవి రెడ్డి తెలిపారు.

# టీడీపీ హయాంలోనే యువతకు చేయూత

## మేళాలో యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి రమాదేవి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి రవితేజ, కళాశాల ప్రిన్సిపాల్, పది కంపెనీలకు సంబంధించిన హెచ్‌ఆర్‌లు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయి అని చెప్పారు. ముఖ్యంగా టెక్నాలజీలో ముందంజలో ఉండే కంపెనీలు, తయారీ పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్ రంగంలో పెట్టుబడులు రాబట్టడంలో మంత్రి లోకేష్ పాత్ర అత్యంత కీలకమైందన్నారు. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పడమే కాకుండా, యువత అవసరమైన నైపుణ్యాల కోసం ప్రత్యేక శిక్షణ తీసుకువస్తూ, ప్రతి యువకుడికి ఉద్యోగ అవకాశం అందేలా కృషి చేస్తున్నారని వివరించారు, “యువత ఎదుగుదలే రాష్ట్ర పురోగతికి బలమైన పునాది అన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ కలిసి ప్రతి యువకుడికి ఉద్యోగం వచ్చే రాష్ట్రాన్ని నిర్మించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు” అని గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.




# కూటమితోనే సొంతింటి కల సాకారం

కందుకూరు, (చైతన్యరథం): పేదల సొంతింటి కలలు నిజం చేయటంలో భాగంగా, కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ఇళ్లు మంజూరు చేస్తోందని కందుకూరు శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు అర్బన్ పరిధిలో 417 మందికి ప్రభుత్వం తరఫున ఇళ్లు మంజూరు కాగా, అందుకు సంబంధించిన మంజూరు ఉత్తర్వులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని బృందావనం, కోటారెడ్డి నగర్ 1,2 సచివాలయాల పరిధిలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ కే. అనూష, హౌసింగ్ ఈఈ మాధవరావు, డీఈ నారాయణ, తహసిల్దార్ లావణ్యతో కలిసి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో పేదల కోసం టిడ్కో ఇళ్లను కట్టించిన సంగతిని గుర్తు చేశారు. కందుకూరు పట్టణంలో 1400 కుటుంబాలు, టిడ్కో ఇళ్లల్లో కాపురం ఉంటున్నారని చెప్పారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కనీసం శాతం పనులు పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. ఊరికి దూరంగా వాగులు, వంకల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. వైసీపీ హయాంలో నిర్మించిన కాలనీ ఇళ్లకు బిల్లులు మధ్యలో ఆపేసిన చరిత్ర జగన్మోహన్



రెడ్డిదని ఎమ్మెల్యే విమర్శించారు. సొంత స్థలాలు ఉండి ఇల్లు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఏవైనా సమస్యలు ఉంటే, వారికి అన్యాయం జరగకుండా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. సొంతగా స్థలాలు లేని వారికి పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు చొప్పున ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అవసరమైతే ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు ఇస్తామని నాగేశ్వరరావు తెలియజేశారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఇంటూరి సుబ్బారావు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాస్ రావు, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, కల్లూరి శైలజ, మహర్షి శ్రీను, చనమాల శ్రీధర్, గేరా నరేష్, దాసరి ప్రమోద్, శ్యామ్ పాలేటి కోటేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, గడ్డం మాలకొండయ్య, కూనం నరేంద్ర ముచ్చు వేణు, గుమ్మా శివ, వలేటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి చెంచు నారాయణ, యోగేశ్వరరావు, మంచిరాజు మురళి, మేడ మల్లికార్జున, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, అత్తోట మాల్యాద్రి, మురారి శెట్టి వెంకట సుధీర్, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబీ, జియావుద్దీన్, కొచ్చర్ల తనూజ్ కుమార్, పరుసు నాగేశ్వరరావు, నగర జయకృష్ణ అన్ని వార్డు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# బీహార్‌లో కొలువుతీరిన కొత్త సర్కార్

## ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ పదోసారి ప్రమాణం



బీహార్లో ఎన్డీయే సర్కార్ కొలువుదీరింది. జేడీయూ అధినేత నితీష్ కుమార్ గురువారం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేశారు. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ పాటు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా, పలువురు మంత్రులు ప్రమాణం చేశారు. వారిద్దరికీ ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు. అమిత్ షా. రాజనాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఎన్డీయే ఎమ్మెల్యేల సమావేశంలో శాసనసభాపక్ష నేతగా నితీష్‌ను ఎన్నుకున్నారు. తాను ఎన్నిక కాగానే సీనియర్ నేతలు వెంట రాగా నితీశ్. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ వద్దకు వెళ్లి, రాజీనామా సమర్పించిన సంగతి తెలిసిందే. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నీతీశ్ మోదీల జోడీ సూపర్‌హిట్ కొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు గానూ నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే 202 సీట్లు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా భాజపా అవతరించింది. ఆ పార్టీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. దాని స్ట్రైక్ రేట్ 88శాతంగా ఉంది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా నీతీశ్ సహా 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వారిలో 14 మంది భాజపా నుంచి ఉండగా, 9 మంది జేడీయూకు చెందిన నేతలు. లోక్ జనశక్తి (రాంవిలాస్) నుంచి ఇద్దరు, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం), హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఎఎం) నుంచి ఒక్కొక్కరికి మంత్రి పదవులు దక్కాయి. బీహార్లో అత్యధిక కాలం పనిచేసిన సీఎం నితీశ్ కుమార్. ఇప్పటివరకు దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పనిచేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్ళీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు.

# ఎన్డీఏ ప్రమాణస్వీకారం వేళ.. ప్రశాంత్ కిషోర్ మౌనవ్రతం..!

## బీహార్ ఎన్నికల్లో పరాజయానికి వందశాతం బాధ్యత ఆయనదే



బీహార్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహిస్తూ ప్రశాంత్ కిశోర్ ఒకరోజు మౌనవ్రతం చేపట్టారు. ప్రధాని మోదీ, ఎన్డీయే నాయకుల సమక్షంలో నీతీక్ కుమార్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ వ్రతం చేపట్టడం గమనార్హం. ఇటీవల ప్రశాంత్ కిశోర్ విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ పరాజయానికి 100 శాతం బాధ్యత తనదేనన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం, తాజాగా బితిహర్వా గాంధీ ఆశ్రమంలో ఈ మౌనవ్రతాన్ని చేపట్టారు. ఇది మొత్తం రోజంతా కొనసాగుతుందని పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ, అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ప్రతి నియోజకవర్గంలో 80వేల మంది లబ్దిదారులకు నీతీశ్ ప్రభుత్వం రూ. 10వేలు చొప్పున ఇవ్వకుంటే ఆ పార్టీ 25 స్థానాలకే పరిమితమయ్యేదన్నారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే, అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు. ఇక, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 సీట్లకు గాను 202 సీట్లు దక్కించుకొని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. గురువారం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వాన్ని, ఏర్పాటుచేసింది. పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్‌తో పాటు 27 మంది. మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, జేపీ నడ్డా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# అపురూపమైన అధికార బంధం

## ఒకే శాఖ,, ఒకే హెూదా.. ఒకే రోజు రిటైర్మెంట్! కేరళ ప్రభుత్వంలో అరుదైన సంఘటన



కేరళకు చెందిన 14 మంది అధికారులది ఒకే కళాశాల. అందరూ ఒకే తరగతిలో కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం ఒకే హెూదాలో రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఆ అధికారులు వచ్చే ఏడాది పదవీ విరమణ చేయనున్నారు. అదీ ఒకే రోజు కావడం గమనార్హం. 71 ఏళ్ల రాష్ట్ర పశుసంవర్ధక శాఖ చరిత్రలో ఇది చాలా అరుదైన పరిణామమని సంబంధిత అధికారులు చెబుతున్నారు. 1987లో త్రిశ్శూర్ జిల్లా మన్నుతిలోని వెటర్నరీ కళాశాలలో 131 మంది విద్యార్థులు వెటర్నరీ సైన్స్ కోర్సులో చేరారు. వారిలో 14 మంది ప్రస్తుతం ఆయా జిల్లాల పశువైద్య అధికారులుగా పనిచేస్తున్నారు. వచ్చే ఏడాది మే 31న పదవీ విరమణ చేయనున్నారు. తామంతా ఒకే రోజు రిటైర్ అవుతుండటం సంతోషకరమైన విషయమని ఈ 14 మందిలో ఒకరైన డాక్టర్ షైన్ కుమార్ తెలిపారు. "మేమంతా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నాం. రోజూ ఆయా అంశాలను చర్చించుకుంటాం. శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలకు హాజరవుతుంటాం. మాది చాలా బలమైన బంధం అని అలప్పుళలో పనిచేస్తున్న డాక్టర్ పీవీ అరుణోదయం చెప్పారు. పదవీ విరమణకు ముందు, 'ఒకే తరగతి.. ఒకే శాఖలో ప్రయాణం' పేరిట కళాశాలలో 'పూర్వ విద్యార్థుల సమ్మేళనం' ప్లాన్ చేసినట్లు వెల్లడించారు.

# కశ్మీర్ మీడియా కార్యాలయంలో సోదాలు

## తూటాలు, ఏకే 47 బుల్లెట్లు, తదితరాలు లభ్యం

జమ్మూకశ్మీర్లోని ఓ మీడియా సంస్థ కార్యాలయంలో తూటాలు లభ్యంకావడం కలకలం సృష్టిస్తోంది. పోలీసు విభాగానికి చెందిన స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జరిపిన సోదాల్లో జమ్మూలోని కశ్మీర్ టైమ్స్ ఆఫీసులో ఏకే-47 బుల్లెట్లు దొరికాయని పోలీసు వర్గాలు వెల్లడించాయి. క్యాట్రిడ్జ్లు, పిస్టల్ రౌండ్స్, మూడు గ్రనేడ్ లెవర్ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నాయి. గురువారం ఉదయం నుంచి ఈ తనిఖీలు జరుగుతున్నాయి.. కశ్మీర్ టైమ్స్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ అనూరాధ బాసిన్‌పై ఎఫ్ఐఆర్ నమోదయింది. భారతదేశం, జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి వ్యతిరేకంగా, వేర్పాటువాదానికి అనుకూల సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరిగాయి. ఆమె కార్యకలాపాలు, సంబంధాలను పరిశీలించడమే దర్యాప్తు లక్ష్యమని పోలీసు వర్గాలు వెల్లడించాయి. కశ్మీర్ టైమ్స్- జమ్మూకశ్మీర్కు చెందిన ప్రముఖ మీడియా సంస్థ. దీనిని వేద్ ఖాసిన్ స్థాపించారు. 1954లో ఇది ప్రచురణను ప్రారంభించింది. 1964 వరకు వీక్లీగా ఉన్న ఈ పత్రిక తర్వాత డైలీగా మారింది. ఈ సోదాలపై కశ్మీర్ టైమ్స్ సీనియర్ ఎడిటర్లు ప్రబోద్ జమ్వాల్, అనూరాధ స్పందించారు. తమను బెదిరించేందుకు. తమ గళాన్ని అణచివేసేందుకే ఈ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.. "మేం మౌనంగా ఉండకుండా మా పని కొనసాగిస్తున్నాం. అందుకే మమ్మల్ని లక్ష్యంగా చేసుకున్నారు'అని ఆరోపించారు.

# రాజస్థాన్ మంత్రి ఇంట్లోకి చిరుత చొరబాటు

## 4 గంటల్ టెన్షన్... ఎట్టకేలకు పట్టుకున్నపోలీసులు

రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని అత్యంత భద్రత కలిగిన సివిల్ లైన్స్‌లోకి ఓ చిరుత రావడం 'తీవ్ర కలకలం రేపింది. సీఎం సహా పలువురు ప్రముఖుల నివాసాలు ఉండే ఈ ప్రాంతంలోకి ప్రవేశించిన చిరుత ఏకంగా ఓ మంత్రి ఇంట్లోకి చొరబడింది. దీంతో ఆ వన్యప్రాణిని పట్టుకునేందుకు భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. కొన్ని గంటల పాటు శ్రమించి దాన్ని బంధించాయి. గురువారం ఉదయం సివిల్ లైన్స్ లోని రాజస్థాన్ జలవనరుల మంత్రి సురేశ్ సింగ్ రావత్ నివాసంలోకి చిరుత రావడాన్ని సీసీటీవీ దృశ్యాల్లో గుర్తించారు. ఆ తర్వాత కాసేటికి సమీపంలో ఉన్న స్కూల్లోకి ప్రవేశించినట్లు సమాచారం రావడంతో పోలీసులు, అటవీశాఖ అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ముందు జాగ్రత్తగా స్కూల్లోని పిల్లలను క్లాస్ రూమ్‌లోకి పంపించేశారు. చిరుత అక్కడి నుంచి మరో నివాసంలోకి వెళ్లినట్లు గుర్తించిన అధికారులు దాన్ని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చిరుతను పట్టుకునేవరకు స్థానికులెవరూ బయటకు రావొద్దని పోలీసులు అలర్ట్ జారీ చేశారు. ఈ మంత్రి నివాసానికి ఎదురుగా కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ ఇల్లు ఉంది. అక్కడ కూడా అధికారులు గాలించారు. అలా దాదాపు నాలుగు గంటల పాటు టెన్షన్ పెట్టిన చిరుత చివరకు అటవీశాఖ అధికారులకు చిక్కింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సివిల్స్ లైన్స్ జోన్ అత్యంత భద్రత కలిగిన ప్రాంతం. ఇక్కడే రాజభవన్‌తోపాటు ముఖ్యమంత్రి నివాసం, ఇతర మంత్రులు, ఉన్నతాధికారుల క్వార్టర్స్ ఉన్నాయి.

# తొలిసారి నోరు విప్పిన ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్

## బీహార్ కొత్త ప్రభుత్వ ప్రతినిధులకు శుభాకాంక్షలు



బీహార్ ఎన్నికల ఫలితాల అనంతరం అర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తొలిసారి స్పందించారు. కొత్తగా కొలువుదీరిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేసిన జేడీయూ నేత నితీశ్ కుమార్‌కు సైతం అభినందనలు తెలియజేశారు. నేడు ప్రమాణస్వీకారం చేసిన మంత్రులకూ తేజస్వీ శుభాకాంక్షలు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కొత్త సర్కార్ నిలబెట్టుకుంటుందని ఆశీస్తున్నామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి బీహార్ ప్రగతిపథంలో నడిపించాలని కోరారు. నితీశ్ కుమార్ సీఎంగా పదోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా, పలువురు మంత్రులు ప్రమాణం చేశారు. వారిద్దరికి ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్సింగ్, జేపీ నడ్డా తదితరులు హజరయ్యారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నీతిష్, మోదీల జోడీ ఆఖండ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకుగానూ నీతీక్ నేతృత్వంలోని ఎన్డీయే 262 సీట్లు దక్కించుకుంది. 89 చోట్ల గెలుపొంది అతిపెద్ద పార్టీగా భాజపా అవతరించింది. జేడీయూ 85 చోట్ల విజయం సాదించింది. తాజాగా నీతీక్ సహా 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వారిలో 14 మంది భాజపా నుంచి ఉండగా 9 మంది జేడీయూకు చెందిన నేతలు, లోక్ జనశక్తి (రాంవిలాస్) నుంచి ఇద్దరు, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం), హిందుస్థానీ ఆవామ్ మోర్చా (హెచ్ఎఎం) నుంచి ఒక్కొక్కరికీ మంత్రి పదవులు దక్కాయి.

చైతన్యరథం

# సౌర వ్యవస్థలోకి గ్రహాంతర 'అతిథి'



- పురాతన తోకచుక్కేనంటున్న శాస్త్రవేత్తలు
- ఏలియన్ షిప్ అనడానికి ఆధారాలు లేవన్న నాసా
- అంగారకుడినుంచి మొదలైన పరిశోధన

మన సౌరవ్యవస్థలోకి దూరంగావున్న నక్షత్ర మండలంనుంచి ఓ ప్రాచీన తోకచుక్క ప్రవేశించింది. దీని పేరు 31/ అట్లాస్. ఇది భూమికంటే కూడా ఎంతో పురాతనమైనది. అయితే, ఇది గ్రహాంతరవాసులు అంతరిక్ష నౌక కావచ్చనే వదంతులు ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. దీనిపై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు, హౌస్ సైన్స్ కమిటీకి చెందిన జార్జ్ వైట్‌సైడ్స్ స్పష్టతనిచ్చారు. అది ఏలియన్ స్పేస్ షిప్ అనడానికి ఆధారాలు ఏమీ లేవని వైట్‌సైడ్స్ స్పష్టం చేశారు. 2025 జులై 1న కనుగొన్న ఈ తోకచుక్క వయసు దాదాపు 500 కోట్లనుంచి 800 కోట్ల ఏళ్లని అంచనా వేశారు.

31/అట్లాస్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరిగిన నేపథ్యంలో నాసా దీనిపై అధ్యయనం మొదలు పెట్టింది. 12 అంతరిక్ష నౌకలు, టెలిస్కోప్‌లను రంగంలోకి దించింది. వివిధ కోణాల్లో దాని ఫొటోలు సేకరించింది. మన సౌరవ్యవస్థలోని తోకచుక్కలతో పోల్చేందుకు, సుదూర గ్రహాల గురించి తెలుసుకునేందుకు ఈవిధంగా అవకాశం లభించిందని శాస్త్రవేత్తలు చెప్పారు.

**అంగారకుడినుంచి పరిశోధన**

ఈ తోకచుక్క గతేడాది అంగారకుడికి సుమారు 3,05,77,536 కిలోమీటర్ల దూరంనుంచి ప్రయాణించింది. దీంతో ఆ గ్రహంచుట్టూ తిరుగుతున్న నాసాకు చెందిన మార్స్ రీకనైసెన్స్ ఆర్బిటర్ చాలా దగ్గరినుంచి దీని ఫొటోలను తీసింది. మరో ఆర్బిటర్ మావెన్.. అతినీలలోహిత డేటాను సేకరించింది. ఇది ఆ తోకచుక్క కూర్పును విశ్లేషించేందుకు తోడ్పడుతుంది. అలాగే ప్రస్తుతం తమ లక్ష్యాల దిశగా సాగుతున్న సైకీ, లూసీ స్పేస్ షిప్‌లు మార్గమధ్యంలోనే 31/ అట్లాస్‌ను పరిశీలించాయి.

**విశ్వ రహస్యాలు**

31/ అట్లాస్ చాలా వేగంగా కదులుతోంది. మన సౌర వ్యవస్థనుంచి దూరంగా పయనిస్తోంది. ఇది గురుత్వాకర్షణ శక్తికి గురికాలేదు. అందుకే చాలా దూరంనుంచి వచ్చినట్టు స్పష్టమవుతోంది. దీని కూర్పు, కక్ష్య, వేగంలాంటి వివరాలు కోట్ల సంవత్సరాల క్రితంనాటి గ్రహాంతర నక్షత్ర వ్యవస్థలోని పరిస్థితుల గురించి విలువైన ఆధారాలు అందించే అవకాశం ఉంది. ఇది భూమిని ఢీకొనడానికి వస్తే దానిని అడ్డుకునేందుకు కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉంటుందని కాంగ్రెస్ సభ్యుడు వైట్‌సైడ్స్ ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే నాసా నిరంతరం సమాచారాన్ని సేకరిస్తోంది.

# బంగ్లా ఎన్నికలు.. 'కేర్‌టేకర్' సారథ్యంలోనే..



బంగ్లాదేశ్‌లో విద్యార్థుల అల్లర్ల నేపథ్యంలో మాజీ ప్రధాని హసీనా సర్కారు కుప్పకూలిన అనంతరం.. యూనస్ నేతృత్వంలో కేర్‌టేకర్ ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. యూనస్ ప్రభుత్వ అధికారాలను విస్తృతం చేసేలా.. ఆ దేశంలోని సుప్రీంకోర్టు తాజాగా సంచలన తీర్పు వెలువరించింది. పార్టీయేతర కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థను పునరుద్ధరిస్తున్నట్టు తెలిపింది. ఎన్నికల సమయంలో నిష్పాక్షికంగా పనిచేసే కేర్‌టేకర్ పభుత్వ వ్యవస్థను రద్దుచేస్తూ 2011లో సుప్రీం తీర్పునిచ్చింది. తాజాగా ఆ తీర్పు చట్టవిరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి రెఫాత్ అహ్మద్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో కూడిన అప్పిలేట్ డివిజన్ గురువారం ఈ తీర్పును వెలువరించింది. 1996లో ఈ కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థను ప్రవేశపెట్టారు. పార్టీతో సంబంధం లేకుండా నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేలా చూడటం దీని ప్రధాన విధి. ఇది మొత్తం 90 రోజులు అధికారంలో ఉంటుంది. తాజా తీర్పు నేపథ్యంలో ప్రస్తుతం యూనస్ నేతృత్వంలో ఉన్న కేర్‌టేకర్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే 13వ పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత సుప్రీం తీర్పు ప్రకారం.... 14వ పార్లమెంటు ఎన్నికల నుంచి కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థ అమల్లోకి వస్తోంది.

బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశంలోని అంతర్జాతీయ నేర విచారణ ట్రైబ్యునల్ (ఐసీటీ) మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ప్రకటించిన సంగతి తెలిసిందే. గతేడాది జరిగిన ఆందోళనల సమయంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే కేసుపై హసీనాతోపాటు ఆమె సన్నిహితులపైనా ఐసీటీ తీర్పునిచ్చింది. ఈ క్రమంలోనే హసీనాను ఎలాగైనా స్వదేశానికి రప్పించాలని యూనస్ సర్కారు పట్టుదలతో ఉంది. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఉన్నారు. హసీనాను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ.. భారత్ విముఖత చూపుతోంది. ఈ క్రమంలో యూనస్ ప్రభుత్వానికి అనుకూలించేలా ఆ దేశ సుప్రీం ఇలాంటి తీర్పునివ్వడం గమనార్హం.

# ఎట్టకేలకు.. ట్రంప్ సంతకం!

**నెలరోజుల్లో ఎప్ స్టీన్ ఫైల్స్ బహిర్గతం**



అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్సు బహిర్గతానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్ స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై సంతకం పెట్టారు. ఈ విషయాన్ని ట్రంప్ ట్రూత్ సోషల్లో ప్రకటించారు. ఈ సందర్భంగా డెమోక్రాట్లపై పలు ఆరోపణలు చేశారు. డెమోక్రాట్ల గురించి.. లైంగిక నిందితుడు జెఫ్రీతో వారికి ఉన్న అనుబంధాల గురించిన నిజాలు బహుశా త్వరలోనే బయటపడవచ్చు. ఎందుకంటే నేను ఈ కేసుకు సంబంధించిన ఫైల్స్ విడుదల బిల్లుపై సంతకం చేశాను' అని ట్రంప్ పేర్కొన్నారు. తమ విజయాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు.. ఎప్ స్టీన్ కేసును ఆయుధంగా పదేపదే ఉపయోగిస్తున్నారన్నారు. 'ఎప్‌స్టీన్ ఫైల్స్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్' అని ఈ బిల్లుకు పేరు పెట్టారు. ఈ ఫైల్స్ విడుదల చేయడాన్ని తాను వ్యక్తిగతంగా సాధించిన పారదర్శక విజయంగా ట్రంప్ అభివర్ణించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల అంశాన్ని మంగళవారం ప్రతినిధుల సభముందుకు తీసుకురాగా.. 427-1 ఓట్లతో ఆమోదం లభించింది. తర్వాత సెనెట్లో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించాక.. తాజాగా ట్రంప్ దానిపై సంతకం చేశారు. ఇక, ఇప్పుడు న్యాయశాఖ ఎప్ స్టీన్‌కు సంబంధించి అన్ని ఫైల్స్‌తోపాటు 2019లో జైలులో అతడి మరణంపై దర్యాప్తు గురించిన సమాచారాన్నీ 30 రోజుల్లో విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే, బాధితులకు సంబంధించిన వివరాలు, దర్యాప్తును ప్రభావితం చేసే వివరాలను బయటపెట్టకుండా ఉండే అవకాశాన్ని కల్పిస్తోంది.

ఎప్ స్టీన్ సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. ఎపి స్టీన్ పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశ చూపించి ఇళ్లకు రప్పించి అఘాయిత్యాలకు పాల్పడేవాడనేది ప్రధాన ఆరోపణ. కొన్నేళ్ల తర్వాత ఈ చీకటి వ్యవహారం బయటపడింది. అరెస్టయిన నిందితుడు ఎప్ స్టీన్ 2019లో జైల్లోనే అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఎప్టోస్టీన్ కేసు ఫైల్స్లో ట్రంప్ పేరు కూడా ఉందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే, ఎప్టో స్టీన్‌తో పరిచయం ఉన్నప్పటికీ.. ట్రంప్ ఎలాంటి తప్పు చేయలేదని వైట్ హౌస్, స్పీకర్ జాన్సన్ అన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను బహిర్గతం చేయడాన్ని ఇంతవరకు ట్రంప్ వ్యతిరేకిస్తూ వచ్చినా రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో యూటర్న్ తీసుకున్న ఆయన.. ఈ బిల్లుకు మద్దతివ్వాలంటూ రిపబ్లికన్లను కోరారు.

# నేపాల్‌లో మళ్లీ రచ్చ

- ఆందోళనలకు దిగిన జెన్ జెడ్ నిరసనకారులు
- అప్రమత్తం కావాలంటూ భద్రతా బలగాలకు ఆదేశాలు



నేపాల్‌లో మళ్లీ జెన్-జడ్ ఆందోళనలు చెలరేగాయి. గతంలో అధికారంలో ఉన్న పార్టీ మద్దతుదారులు, యువ నిరసనకారుల మధ్య పలు ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది. దాంతో అప్రమత్తమైన ప్రభుత్వం కర్ఫ్యూ అమల్లోకి తెచ్చింది. ఎక్కువమంది ఒకచోట చేరడంపై నిషేధం విధించింది. ఇటీవల నేపాల్‌లో జనరేషన్-జడ్ నిరసనలు కేపీ శర్మ ఓలీ ప్రభుత్వాన్ని గద్దెదించిన విషయం తెలిసిందే. బారా జిల్లాలో బుధవారం జెన్-జడ్ నిరసనకారులు, ఓలీ మద్దతుదారులు ర్యాలీలు నిర్వహించారు. కొద్దిసేపటికే రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఎయిర్‌పోర్టు సమీపంలో కూడా పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దాంతో ఈ రాత్రి వరకు కర్ఫ్యూ అమల్లో ఉంటుందని వెల్లడించారు. శాంతియుత పరిస్థితులను నెలకొల్పేందుకు భద్రతా బలగాలు సన్నద్ధతతో ఉండాలని నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీలా కార్కీ ఆదేశించారు. రాజకీయంగా రెచ్చగొట్టే సమాచారానికి ప్రజలంతా దూరంగా ఉండాలని, ప్రజాస్వామ్య ప్రక్రియపై విశ్వాసం ఉంచాలని పిలుపునిచ్చారు. రెండు నెలల క్రితం సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మక రూపం దాల్చిన సంగతి తెలిసిందే. దాంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఆ క్రమంలోనే తాత్కాలిక ప్రధానిగా సుశీల నియమితులయ్యారు. 2026 మార్చి 5న ఎన్నికలు జరగనున్నాయి. వాటిని ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించే దిశగా తాము పనిచేస్తామని ఆమె గతంలో వెల్లడించారు.

# జెలెన్ స్కీకి ఝలక్

- చడీచప్పుడు లేకుండా 'శాంతి ప్రణాళిక'కు అమెరికా ఆమోదం
- పుతిన్ ప్రభుత్వానికి పూర్తి అనుకూలంగా ట్రంప్ నిర్ణయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి షాకిచ్చారు. పుతిన్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న రష్యా-ఉక్రెయిన్ శాంతి ప్రణాళికను చడీచప్పుడు లేకుండా ఆమోదించారు. ఈమేరకు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. దాదాపు నాలుగేళ్లుగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు 28 పాయింట్లతో ఒక ప్లాన్ సిద్ధం చేశారు. అందులో ఎక్కువ పాయింట్లు రష్యాకు అనుకూలంగా ఉన్నాయి. ఆ ప్రతిపాదనలను అమెరికా, రష్యా అధికారులు సంయుక్తంగా రూపొందించారు. ఇటీవల దానిని జెలెన్ స్కీ ప్రభుత్వానికి అందించారు. దీనిపై ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతి రుస్తుమ్ ఉమరోవ్ మధ్య సమావేశం జరిగింది. ఈ ప్రణాళికకు అంగీకారం తెలపాలని అమెరికా కోరుకుంటుందని ఆ సందర్భంగా విట్కాఫ్ స్పష్టం చేశారు. కానీ పలు నిబంధనలను జెలెన్ స్కీ వ్యతిరేకిస్తున్నారు. వాటిని అంగీకరించడమంటే తమ సార్వభౌమత్వాన్ని వదులుకోవడమేనని కీవ్ ఆందోళన వ్యక్తంచేస్తోంది. మిత్ర దేశం నిరాకరిస్తున్నా... ట్రంప్ మాత్రం దానికి మద్దతు తెలిపారని ఆ కథనం పేర్కొంది.

ఆ ప్లాన్ ప్రకారం.. ఉక్రెయిన్ తూర్పు డాన్‌బాస్‌లో ఇప్పటికే తమ నియంత్రణలో ఉన్న ప్రాంతంతోపాటు మిగిలిన ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాలి. ఉక్రెయిన్ తన సైనిక బలాన్ని సగానికి సగం తగ్గించుకోవాలి. అలాగే ఆ దేశ రక్షణకు కీలకమైన అమెరికా సైనిక సహాయాన్ని ఉపసంహరించుకోవాలి. ఉక్రెయిన్ గడ్డపై విదేశీ బలగాలకు అనుమతి ఉండకూడదు. రష్యా భూభాగంలోకి దాడి చేయగల ఆయుధాలను ఉక్రెయిన్‌కు ఎవరూ అందించకూడదు. స్వదేశంలో వెలుగుచూస్తోన్న అవినీతి కుంభకోణాల్లో తన సన్నిహితుల పేర్లు ఉండటంతో జెలెన్ స్కీ రాజకీయంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆయన సహాయకుల్లో పలువురిని వారి పదవులనుంచి తొలగించాలన్న డిమాండ్లు తీవ్రమవుతున్నాయి. ఈ రాజకీయ అస్థిరతలను వాషింగ్టన్ ఒక అవకాశంగా చూస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్లాన్‌ను ప్రతిపాదించడం గమనార్హం.

# షూటింగ్ నుంచి మంత్రి పదవి వరకు..



*బీహార్‌లో గురువారం కొలువుదీరిన ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒకప్పటి టాప్ షూటర్ శ్రేయసి సింగ్ అందరి దృష్టిని ఆకర్షించారు. శ్రేయసి సింగ్, 1991 ఆగష్టు 29న బీహార్‌లోని గిధౌర్ గ్రామంలో జన్మించారు. ఆమె భారతీయ క్రీడా రంగంతోపాటు బీహార్ రాజకీయాల్లోనూ ఖ్యాతి పొందారు. ఆమె ఒక అగ్రశ్రేణి షూటర్. 2020లో బీజేపీలో చేరిన శ్రేయసి ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలోని జమూయి నియోజకవర్గం పోటీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవలి బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థి షంషాద్‌ను ఓడించి 1,23,868 ఓట్లతో విజయం సాధించారు.*

*శ్రేయసి కుటుంబంలో అందరూ రాజకీయాలకు సంబంధించిన వారే. ఈమె కేంద్ర మాజీ మంత్రి దిగ్విజయ్ సింగ్ కుమార్తె. శ్రేయసి తల్లి పుతుల్ కుమారీ ఎంపీగా పని చేశారు. ఆమె తాత, తండ్రి ఇద్దరూ నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవుల్లో సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యమే ఆమెను క్రీడా ప్రపంచంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ ప్రముఖ నాయకురాలిగా నిలిపింది.*

*శ్రేయసి సింగ్ అంతర్జాతీయ స్థాయిలో ట్రాప్ షూటింగ్ విభాగంలో దేశానికి ప్రాతినిధ్యం వహించారు. 2014 కామన్వెల్త్ క్రీడల్లో డబుల్ ట్రాప్ ఈవెంట్‌లో రజత పతకం, 2018 కామన్వెల్త్ క్రీడల్లో డబుల్ ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్నారు. ఆమె చేసిన కృషికి భారత ప్రభుత్వం అర్జున అవార్డుతో సత్కరించింది.*

### సౌతాఫ్రికాతో వన్డే సిరీస్..

# బుమ్రా, హార్దిక్ దూరం?



*వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 30 నుంచి సౌతాఫ్రికాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు విశ్రాంతి ఇవ్వనున్నట్లు సమాచారం.*

*సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్ టీ20 ఫైనల్‌కు ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తొడ కండరాల గాయం బారిన పడ్డాడు. ప్రస్తుతం అతడు నేషనల్ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్నందున ఒకేసారి 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడటం రిస్క్ అవుతుంది. అందుకే టీ20 ప్రపంచ కప్ వరకు ఈ ఫార్మాట్‌పైనే దృష్టి సారించాలని హార్దిక్‌కు బీసీసీఐ మెడికల్ టీమ్ సూచించినట్లు సమాచారం.*

*ఫాస్ట్ బౌలర్ల వర్క్ లోడ్ నిర్వహించే ప్రణాళికలో భాగంగా బుమ్రాకు కూడా సౌతాఫ్రికా వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. టీ20 ప్రపంచ కప్ 2026 సన్నాహకాలలో ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు అంతగా ప్రాధాన్యత ఉండకపోవచ్చునే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాబట్టి సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు దూరం కావడంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది.*

*గాయం నుంచి కోలుకున్న తర్వాత, హార్దిక్ పాండ్యా ముందుగా బరోడా తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత* సౌతాఫ్రికా, న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లలో పాల్గొంటాడు. 2026లో జరగబోయే టీ20 ప్రపంచ కప్ వరకు 50 ఓవర్ల క్రికెట్‌కు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. వచ్చే ఐపీఎల్ తర్వాతే సీనియర్ ఆటగాళ్లు 2027 వన్డే ప్రపంచ కప్ సైకిల్‌పై దృష్టి పెడతారు.

# రెండో టెస్ట్‌లో గిల్.. నేడు స్పష్టత



భారత్, సౌతాఫ్రికా మధ్య నవంబర్ 22 నుంచి గువాహటిలో ప్రారంభంకానున్న రెండో టెస్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడతాడా.. లేదా అనే విషయంలో శుక్రవారం స్పష్టత వస్తుందని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ తెలిపాడు. శుక్రవారం అతనికి ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహించిన అనంతరం మ్యాచ్లో ఆడాలా.. వద్దా అనేది ఫిజియో, డాక్టర్లు నిర్ణయిస్తారని పేర్కొన్నాడు. కోల్‌కతా టెస్టులో గిల్ మెడ నొప్పి కారణంగా ఆట మధ్యలోనే మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టీమిండియాతోపాటు గువాహటికి వెళ్లిన భారత కెప్టెన్... ప్రాక్టీస్‌కు మాత్రం దూరంగా ఉన్నాడు.

దీనిపై సితాన్షు మాట్లాడుతూ శుభ్‌మన్ గిల్ వేగంగా కోలుకుంటున్నాడని తెలిపాడు. బుధవారం అతడితో మాట్లాడా. అతను మ్యాచ్ ఆడాలా.. వద్దా అనే దానిపై శుక్రవారం సాయంత్రం ఫిజియో, డాక్టర్లు తుది నిర్ణయం తీసుకుంటారు. గిల్ పూర్తిగా కోలుకుని మళ్లీ సమస్య రాకుంటే ఆడతాడు. ఆట మధ్యలో మళ్లీ నొప్పి రాకుండా ఉండటం ముఖ్యం. ఏవైనా అనుమానాలు ఉంటే విశ్రాంతి తీసుకుంటాడు. ఏ జట్టు అయినా శుభమన్ గిల్ వంటి కెప్టెన్, ప్లేయర్ని మిస్ కావాలని కోరుకోదు. ఒకవేళ అతను ఆడకపోతే భారత్‌కు మంచి ప్రత్యామ్నాయ ఆటగాళ్లున్నారు. గత మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓడింది. గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసి ఉంటే 30 పరుగులు పెద్ద విషయం కాదని సితాన్షు కోటక్ వివరించాడు.

# పాక్ ఆటగాడితో బజ్జీ కరచాలనం



భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ చేసిన పనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాక్ ఆటగాడికి బజ్జీ షేక్‌హ్యాండ్ ఇవ్వటం వివాదానికి దారి తీసింది. అబుదాబి టీ10 లీగ్‌లో ఆడుతున్న భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆస్పిన్ స్టాలియన్స్ జట్టులకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. బుధవారం నార్తర్న్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్పిన్ స్టాలియన్స్ నాలుగు పరుగుల తేడాతో ఓడింది. నార్తర్న్ వారియర్స్ 115 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. ఆస్పిన్ స్టాలియన్స్ 110/7కి పరిమితమైంది. నార్తర్న్ వారియర్‌కు ఆడుతున్న పాక్ బౌలర్ షానవాజ్ దహానీ రెండు ఓవర్లు వేసి రెండు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇన్నింగ్స్ చివరి బంతికి రనౌట్ అయిన భజ్జీ.. దహానీకి షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఎందుకంటే ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య మ్యాచ్‌లు జరిగినప్పుడు దాయాది జట్టు ఆటగాళ్లతో భారత ప్లేయర్లు కరచాలనం చేయట్లేదు. పురుషుల జట్టుతో పాటు భారత మహిళల టీమ్ కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు భారత్ నిరాకరించింది. అప్పుడు ఆ జట్టులో హర్భజన్ తోపాటు శిఖర్ ధావన్, యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్, సురేశ్ రైనా, రాబిన్ ఉతప్ప, వరుణ్ ఆరోన్ వంటి మాజీ ఆటగాళ్లున్నారు. పాక్‌తో మ్యాచ్ ఆడబోమని వీరు తేల్చి చెప్పారు. సెమీస్‌లో కూడా దాయాది జట్టుతో మ్యాచ్ జరగాల్సి ఉండగా భారత్ బహిష్కరించింది. దీంతో పాక్ ఫైనల్‌కు వెళ్లింది. ఈ పరిణామాల తర్వాత పాక్ ఆటగాడికి షేక్ హ్యాండ్ ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కొందరు తీవ్ర విమర్శలు చేస్తుండగా.. మరికొందరు ఆటలో ఇవన్నీ సాధారణ విషయాలే అంటూ సమర్థిస్తున్నారు.

# మీరడిగిన పిచ్ ఇచ్చారు కదా..ఎందుకు ఆడలేకపోయారు?



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో సౌతాఫ్రికాపై టీమిండియా ఓడిపోయిన సంగతి తెలిసిందే. మ్యాచ్ ముగిసి నాలుగు రోజులు గడుస్తున్నా.. అక్కడి పిచ్‌పై ఇంకా చర్చలు ఆగటం లేదు. భారత్ కోచ్ గౌతమ్ గంభీర్ బహిరంగంగా 'మనకు కావాల్సిన పిచ్ తయారు చేయాలన్నాం.. అనుకున్నట్టుగానే పిచ్ ఉంది' అని చెప్పడం హాట్‌టాపిక్‌గా మారింది. రెండు లేదా మూడో రోజు నుంచే అదనంగా టర్న్ తీసుకున్న ఈ పిచ్‌పై టీమిండియా 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేధించలేకపోయింది. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ తాజాగా కొత్త ప్రశ్నల్ని లేవనెత్తాడు. స్పిన్‌కు సహకరించే పిచ్‌ల కోసం వెళ్లి అదే ఉచ్చులో టీమిండియా పడుతోందన్నాడు. 2024లో న్యూజిలాండ్‌తో 3-0తేడాతో క్లీన్ స్వీప్ అయిన తర్వాత పిచ్‌లపైనే ప్రశ్నలు తలెత్తిన విషయం గుర్తు చేశాడు. ఇదే పిచ్ కావాలనుకున్నామని హెడ్ కోచ్ గంభీర్ అంటున్నారు. ఇలా చెప్పడం వల్ల 'ఈ పిచ్ మీ కోసం సిద్ధం చేసిందే.. మరి ఎందుకు ఆడలేకపోయారని ఆటగాళ్లపై నెపం తోసేసినట్లే ఉంది. భారత్‌ను భారత్‌లో ఓడించడం కష్టం. కానీ గత కొన్నేళ్లుగా టీమిండియాలో భారీ మార్పులు కనిపిస్తున్నాయి. స్పిన్ బాగా ఆడలేకపోతున్నారా? ప్రత్యర్థులు ఈ పరిస్థితులను బాగా అర్థం చేసుకుని సిద్ధమవుతున్నారా... భారత పిచ్‌ల్లో మార్పు కావాలి. ఈ విధంగా టర్న్ పిచ్‌లు కోరుకోవడం మానుకోవాలి. కనీసం నాలుగు రోజులు నిలిచే టెస్ట్ పిచ్‌లను రూపొందించాలని సూచించాడు.

ఇదిలా ఉండగా, తొలి టెస్ట్‌లో భారత్‌ను 30 పరుగుల తేడాతో ఓడించిన దక్షిణాఫ్రికా సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. శుభ్‌మన్ గిల్ గాయంతో భారత్ ఒక బ్యాటర్ తగ్గడంతో పాటు పిచ్ స్వభావం కూడా టీమిండియా పరాభవానికి కారణమైందని విశ్లేషకుల అభిప్రాయం.

# చెలరేగిన బంగ్లా బౌలర్లు





బంగ్లాదేశ్ బౌలర్ల ధాటికి ఐర్లాండ్ బ్యాటింగ్ కకావికలం అయింది. ఢాకా వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగిపోయారు. ముష్ఫికర్ రహీం (106), లిటన్ దాస్ (128) సెంచరీల సాయంతో భారీ స్కోర్ (476) చేసిన అనంతరం ప్రత్యర్థి బ్యాటర్లకు బంగ్లా బౌలర్లు చుక్కలు చూపించారు. హసన్ మురద్ 2, ఖలీద్ అహ్మద్, తైజుల్ ఇస్లాం, మెహిది హసన్ తలో వికెట్ తీయడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 98 పరుగులు మాత్రమే చేసి ఐదు వికెట్లు కోల్పోయింది. ఆండ్రూ బల్బిర్నీ (21), పాల్ స్టిర్లింగ్ (27), కేడ్ కార్మికెల్ (17), హ్యారీ టెక్టార్ (14), కర్టిస్ క్యాంఫర్ (0) ఔట్ కాగా.. లోర్కన్ టక్కర్ (11), స్టీఫెన్ డోహ్నీ (2) క్రీజ్‌లో ఉన్నారు. బంగ్లా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఐర్లాండ్ ఇంకా 378 పరుగులు వెనుకపడి ఉంది.

అంతకుముందు కెరీర్లో వందో టెస్ట్ ఆడుతున్న ముష్ఫికర్ సెంచరీతో కదంతొక్కాడు. మరో శతక వీరుడు లిటన్ దాస్‌తో కలిసి ఐదో వికెట్‌కు 108 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. ముష్ఫికర్ ఔటైన అనంతరం మెహిది హసన్‌తో (47) కలిసి దాస్ మరో కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. బంగ్లా ఇన్నింగ్స్‌లో మొమినుల్ (63) అర్ధ సెంచరీతో రాణించగా.. ఓపెనర్లు మహ్మదుల్ జాయ్ (34), షద్మాన్ ఇస్లాం (35) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఐర్లాండ్ బౌలర్లలో ఆండీ మెక్లెయిన్ 6 వికెట్లతో సత్తా చాటాడు.

కాగా, ఐర్లాండ్ జట్టు రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్‌లో పర్యటిస్తోంది. తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో గెలుపొందిన బంగ్లా సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో కొనసాగుతుంది.

## మైథలాజికల్ థ్రిల్లర్‌తో చైతూ..

'తండేల్'తో విజయాన్ని అందుకున్న నాగ చైతన్య ప్రస్తుతం.. 'విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో ఒక ప్రాజెక్టు చేస్తున్నారు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ని ఈనెల 23న విడుదల చేయనున్నారు. ఈ వివరాలు ప్రకటిస్తూ షేర్ చేసిన మూవీ మేకింగ్ వీడియో ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఎన్‌సి24 వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో మీనాక్షీ చౌదరి హీరోయిన్.




## ఓటీటీకి సిద్ధమైన 'స్టీఫెన్'



ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు నేరుగా మరో సినిమా ఓటీటీలో విడుదలకు సిద్ధమవుతోంది. డిసెంబరు 5 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. అదే సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ 'స్టీఫెన్'. 'గార్గి' ఫేమ్ గోమతి శంకర్ ప్రధాన పాత్రలో కొత్త దర్శకుడు మిథున్ బాలాజీ రూపొందించిన చిత్రమిది. ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌ను తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీలో అందుబాటులో ఉంచనున్నట్టు ఓటీటీ సంస్థ ప్రకటించింది. "దక్షిణాది సినిమాలు, సిరీస్‌లకు సంబంధించి మా లైనప్‌లోని 'స్టీఫెన్' ఆసక్తికరమైంది. ఓ సీరియల్ కిల్లర్ చుట్టూ తిరిగే కథ ఇది. తర్వాత ఏం జరుగుతుంది? అని చివరి వరకూ ప్రేక్షకుడిలో ఉత్కంఠ రేకెత్తిస్తుంది. తొలి ప్రయత్నంలోనే మిథున్ బాలాజీ మిమ్మల్ని మెప్పిస్తారు" అని నెట్‌ఫ్లిక్స్ కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఇండియా) మోనికా షేర్గిల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## నెగెటివ్ టాక్‌వస్తే.. అర్ధనగ్నంగా తిరుగుతా



'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాకు నెగెటివ్ టాక్‌వస్తే అర్ధనగ్నంగా అమీర్‌పేట్ సెంటర్‌లో తిరుగుతానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు దర్శకుడు సాయిలు కంపాటి. ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అఖిల్, తేజస్విని జంటగా సాయిలు కంపాటి తెరకెక్కించిన చిత్రమిది. 'ఈటీవీ విన్ ఒరిజినల్స్'లో రూపొందింది. ఈనెల 21న బాక్సాఫీసు ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చిత్రబృందం ఎంతో కష్టపడింది. పల్లెటూరి కథలంటే నాకు ఇష్టం. నేను అలాంటి కథలే రాస్తాను. ఊర్లల్లో పొలం పనులు చేసుకునే మనుషులు, అమాయకంగా ఉండే ఆటోడ్రైవర్లు, కాలేజీల్లో అమ్మాయిలు ఇలాంటి వారి మధ్య పుట్టే మొరటు ప్రేమ.. నాకు ఇవే తెలుసు. విమానంలో వచ్చే హీరోలను, ట్రైన్ దిగివచ్చే నటీనటులు గురించి నేను రాయలేను. నేను చిన్న కథ రాసుకున్నాను. దాన్నే మీ ముందుకు తీసుకువస్తున్నా. ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి. దయచేసి నెగెటివ్ ప్రచారం చేయకండి. 15 ఏళ్లు ఒక జంటకు నరకం చూపించిన కథను మీ ముందుకు తీసుకువస్తున్నా. మీకు నచ్చకపోతే వదిలేయండి.. అంతేకానీ నెగెటివ్‌గా మాట్లాడకండి" అన్నారు. "ఈ చిన్న సినిమాతో పెద్ద ఎమోషన్ చెప్పాలనుకుంటున్నా. 21న చిత్రం మీ ముందుకువస్తుంది. ఆరోజు దీనికి నెగెటివ్ టాక్ వస్తే.. అమీర్‌పేట్ సెంటర్లో అర్ధనగ్నంగా తిరుగుతాను. మన కష్టానికి తగిన ప్రతిఫలం సినిమా కచ్చితంగా ఇస్తుందని నా నమ్మకం. ఈ చిత్రం వెనక ఎంతోమంది కష్టముంది" అన్నారు. ఇక ఈ సినిమాలోని టైటిల్ సాంగు సోషల్ మీడియాలో మంచి ప్రేక్షకాదరణ వచ్చిన సంగతి తెలిసిందే.

## ఆ కోణంలో.. హీరోలు హీరోలే!

అగ్ర హీరోలు.. తమ సొంత ఖర్చులు సైతం నిర్మాతల నెత్తిన మోపుతున్నారంటూ ఆమధ్య బాలీవుడ్‌లో పెద్ద చర్చే నడిచింది. సల్మాన్ ఖాన్ సెట్స్‌కు ఫుడ్ ట్రక్కు తెచ్చుకుంటారన్న విషయమూ ప్రస్తావనకు వచ్చింది. తాజాగా దీనిపై కొరియోగ్రాఫర్లు పీయూష్ భగత్, షాజియా సమ్జీ క్లారిటీ ఇచ్చారు. అగ్ర హీరోలు వారి ఖర్చులను వారే భరిస్తారని నిర్మాతలకు సంబంధం లేదన్నారు. "సల్మాన్‌ఖాన్ షూటింగ్‌లో పాల్గొనే ప్రతిచోటా బీయింగ్ హంగ్రీ అనే ట్రక్కు ఉంటుంది. రుచికరమైన ఆహారాన్ని అందిస్తారు. కానీ, దాని పూర్తి ఖర్చును సల్మానే భరిస్తారు. ఆయనతో కలిసి భోజనం చేసిన రోజులు మాకు గుర్తున్నాయి. అగ్ర హీరోలవల్ల నిర్మాతలు నష్టపోతున్నారని చాలామంది అనుకుంటున్నారు. కానీ, అందులో నిజం లేదు. ఆమిర్ డ్రైవర్ ఖర్చులు నిర్మాతలు చెల్లిస్తున్నారంటూ వార్తలు వచ్చాయి. కానీ, అవి పూర్తిగా రూమర్స్. ఈ విషయంపై ఆమిర్ మాతో మాట్లాడుతూ.. 'డ్రైవర్ నా కోసం వర్క్ చేస్తున్నప్పుడు.. జీతం నిర్మాతలు ఎందుకు ఇస్తారు?' అని అన్నారు. అగ్ర హీరోలు వారి వ్యక్తిగత ఖర్చులు నిర్మాతల నుంచి ఆశించరు" అని కొరియోగ్రాఫర్లు క్లారిటీ ఇచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కరణ్ జోహార్ మాట్లాడుతూ.. సినిమా కోసం కాకుండా కొందరు హీరోలు వారి వ్యక్తిగత ఖర్చులను కూడా నిర్మాతలపై వేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. ఇది కేవలం డబ్బుకు సంబంధించిన విషయం మాత్రమే కాదని.. ఇది నైతిక బాధ్యతకు సంబంధించిన విషయమని వ్యాఖ్యానించడం తెలిసిందే.



## అలా.. చీకట్లోనే ఉండండి



శిల్పాశెట్టి దంపతులు కొన్ని రోజులుగా వరుసగా వార్తల్లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా వారు మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. ఇటీవల శిల్పాశెట్టి బాలీవుడ్ సెలబ్రిటీలతో కలిసి ఆధ్యాత్మిక గురువు దీరేంద్ర కృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తూ కొందరు ట్రోల్ చేయడం ప్రారంభించారు.

'ఇందులో పాల్గొన్న చాలామంది సెలబ్రిటీలపై కేసులున్నాయి. ప్రజల్లో మంచిపేరు తెచ్చుకోవడం కోసం ఇలా పాదయాత్రలు చేస్తున్నారు' అని విమర్శిస్తూ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టుకు రాజ్‌కుంద్రా ఘాటుగా స్పందించారు. "చీకటిలో ఉండాలనుకునేవారు ఎప్పటికీ ఇలానే నిందలు వేస్తూ ఉంటారు. ఆరోపణలు వచ్చినంత మాత్రాన శిక్ష పడినట్టు కాదనే నిజాన్ని ట్రోల్ చేసే వారు మర్చిపోతున్నారు. కొందరు ఎప్పుడూ శాంతిని కోరుకుంటారు. మరికొందరు ఎప్పటికీ ఇలా ట్రోల్ చేస్తూనే ఉంటారు. సనాతనధర్మం కోసం నిలబడటం, భక్తిని ప్రదర్శించడం, ఆధ్యాత్మిక లక్ష్యానికి మద్దతు ఇవ్వడం మిమ్మల్ని బాధ పెడుతుంటే సమస్య మీలోనే ఉన్నట్లు అర్థం. మాకు అలాంటి విషయాలు ఎప్పటికీ సమస్యగా అనిపించవు. అయినా.. చట్టం తన పని తాను చేసుకుంటుంది. నిజం బయటకు రావడానికి కొంత సమయం పడుతుంది. ఈలోపు మీలాంటివారు ఇలా స్క్రీన్‌షాట్లు తీసుకుంటూ జీవించండి" అని రాజ్ కుంద్రా రిప్లై పెట్టారు. ఇటీవల శిల్పాశెట్టి దంపతులపై కేసు నమోదైన విషయం తెలిసిందే. పెట్టుబడి ఒప్పందానికి సంబంధించి రూ.60 కోట్లు మోసం చేశారని శిల్పాశెట్టి, రాజ్ కుంద్రాలపై దీపక్ కొఠారి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు జుహూ పోలీసులు కేసు నమోదు చేశారు.

## జై సినిమాకి జీవీ మ్యూజిక్?

ఘట్టమనేని కుటుంబంనుంచి రీసెంట్ ఇద్దరు యంగ్ స్టార్స్ తెలుగు సినిమాకి పరిచయమయ్యేందుకు రెడీ అయ్యారు. వారిలో హీరో ఘట్టమనేని జయకృష్ణ ఒకడు. జై హీరోగా టాలెంటెడ్ దర్శకుడు అజయ్ భూపతి కాంబినేషన్‌లో సాలిడ్ ప్రాజెక్ట్‌ని చేయనున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే అనౌన్స్ చేసిన ఈ సినిమాకి స్టార్ సంగీత దర్శకుడు ఇప్పుడు లాక్ అయినట్టు అఫీషియల్ అప్డేట్ వచ్చేసింది. మరి ఆ సంగీత దర్శకుడు ఎవరో కాదు జీవి ప్రకాష్ అట.

## అదీ.. రజనీ క్రేజ్

అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్తాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్తాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్‌లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవమంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్‌ప్రైజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్' సినిమాతో రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టయిల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్లమంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి-2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు.



## ఉత్తరాన సత్తా చూపేనా..?

బాలయ్య, బోయపాటి కాంబోలో రానున్న అఖండ-2 హైప్ ఏ రేంజ్‌లో ఉందో కనిపిస్తూనే ఉంది. ఈసారి తాండవంగా వస్తున్న సినిమా.. పాన్ ఇండియా లెవెల్లో పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో రెడీ అయ్యింది. మేకర్స్ ఉత్తర భారతంలోనూ సినిమాకి మంచి ప్రమోషన్స్ ప్లాన్ చేస్తున్నారు. ఆల్రెడీ అక్కడినుంచే ప్రమోషన్స్‌ని మొదలుపెట్టిన నేపథ్యంలో.. మంచి ఓపెనింగ్స్ అందుకునే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ భావించారు. కానీ ఇప్పుడు అఖండ-2కి బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ సింగ్ ప్రాజెక్టు దురంధర్ పోటీగా నిలబడే అవకాశం కనిపిస్తోంది. ఈ సినిమా కూడా డిసెంబర్ 5నే వస్తుండడంతో.. నార్త్‌లో అఖండకి గట్టి పోటీ తప్పదన్న టాక్ వినిపిస్తోంది. అఖండ ఫస్ట్‌పార్టు ఓటీటీకి వచ్చాక.. నార్త్‌లో మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో పార్ట్-2కి గట్టి ప్లానింగ్ చేశారు. కానీ దురంధర్ రూపంలో వచ్చిన పోటీ, పైగా ఆ ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో హిందీలో అఖండ-2పై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందన్న



అంచనాలు వినిపిస్తున్నాయి. మరి దీన్ని అధిగమించి రన్నయితే మాత్రం.. అది నిజంగా బాలకృష్ణ తాండవమే! ఇదిలావుంటే.. సినిమా గ్రాండ్ ట్రైలర్ లాంచ్‌కి ఆల్రెడీ డేట్ ఫిక్స్ చేశారని టాక్. నెలాఖరులో భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని కూడా లాక్ చేసినట్టుగా టాక్ వస్తోంది. ఈవెంట్ కోసం ఊహించని అతిథులు వస్తారనే కథనాలూ వినిపిస్తున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. అలాగే ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ఇద్దరినీ ఒకే వేదికపై మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టుగా టాక్. మరి ఇది ఎంతవాస్తవమో నిజమో కానీ.. ప్రస్తుతం సినీవర్గాల్లో, సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో ఇది చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తుంటే.. డిసెంబర్ 5న గ్రాండ్ రిలీజ్‌కి వస్తోంది.